విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 246 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం 27 ఏప్రిల్ 2024 | పేజీలు : 12 | వెల: 2/-


# నవరత్నాలు ప్లస్

## నేడు వైసీపీ మేనిఫెస్టో విడుదల



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

2019 ఎన్నికల్లో నవరత్నాల పథకాలతో ప్రజల్లోకి వెళ్లిన జగన్ ఈ ఎన్నికల్లో నవరత్నాలు ప్లస్ పేరుతో మేనిఫెస్టోను సిద్ధంచేశారు. గతంలో ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోకు తుదిమెరుగులు దిద్ది మళ్లీ వాటిని కొనసాగిస్తూ మరో మూడు కొత్త పథకాలకు రూపకల్పన చేసినట్లుగా సమాచారం. రైతులు, మహిళలు, డ్వాక్రా మహిళలు, విద్య, వైద్యం తదితర రంగాలపై కేంద్రీకరణ చేసినట్లుగా సమాచారం. తొలుత అనంతపురం జిల్లాలోని రాప్తాడులో జరిగిన 'సిద్ధం' బహిరంగసభలో మేనిఫెస్టో విడుదల చేయాలని జగన్మోహన్ రెడ్డి మొదట్లో అనుకున్నారు. గడిచిన ఆరుమాసాలుగా మేనిఫెస్టోకు రూపకల్పన చేస్తున్న కమిటీ తన బాధ్యతలను పూర్తిచేసింది. దాదాపు 15 రోజుల క్రితం మేనిఫెస్టో కమిటీ జగన్‌తో భేటీ అయి వివిధ అంశాలను వివరించిందని పార్టీవర్గాల సమాచారం. జగన్ సూచనల ప్రకారం కమిటీ మేనిఫెస్టోను రెడీ చేసిందట. సిద్ధమైన మేనిఫెస్టోను జగన్ రాప్తాడు బహిరంగసభలో విడుదల చేస్తారని అప్పట్లో పెద్దఎత్తున ప్రచారం కూడా సాగింది. మధ్యతరగతి, పేద మహిళలకు ప్రాధాన్యతతో పాటుగా బీసీలకు వరాలు ఉంటాయని ఆ పార్టీ వర్గాల నుంచి సమాచారం. రైతు రుణమాఫీపైన కూడా హామీ ఉండొచ్చని తెలుస్తోంది. 2019లో ప్రకటించిన నవరత్నాల పథకాలకు మించి 2024 ఎన్నికల మేనిఫెస్టోలో హామీలు ఉండబోతున్నట్లు పార్టీలో టాక్ వినబడుతోంది. జగన్ మేనిఫెస్టో విడుదల చేసిన తర్వాత ఇంతకుముందే చంద్రబాబునాయుడు రిలీజ్ చేసిన సూపర్ సిక్స్ మినీ మేనిఫెస్టోతో పోల్చి చూడటం మొదలవుతుంది. ఈసారి ఉద్యోగాల భర్తీపైన, యువత అంశాలకు కూడా ప్రాధాన్యత ఇస్తారనే చర్చలు

వివరాలు 2లో..



## గతంలో నేను బెంగాల్‌లో పుట్టి ఉంటాను: ప్రధాని నరేంద్ర మోదీ

**పశ్చిమబెంగాల్ లోని మాల్దా జిల్లాలో బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని మోదీ**

**కాంగ్రెస్, టీఎంసీలు బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతున్నాయన్న మోదీ**

**అభివృద్ధి రూపంలో బెంగాల్ ప్రజల ప్రేమను తిరిగి ఇస్తానన్న ప్రధాని**

**న్యూఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :**

గత జన్మలో తాను పశ్చిమ బెంగాల్ లో పుట్టి ఉంటానేమోనని, అందుకే మీరు చూపిస్తున్న ప్రేమానురాగాలకు సదా పాత్రుడనని ప్రధాని నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ శుక్రవారం పశ్చిమబెంగాల్ లోని మాల్దా జిల్లాలో నిర్వహించిన ఓ బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ....కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ పార్టీలు బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నాయని, అందుకే ఆ రెండు పార్టీలు జతకట్టాయని విమర్శించారు. ఇక్కడికి మీరంతా భారీగా తరలిరావడంతో ఈ ప్రదేశం చిన్నదైపోయిందని, మీకు కలిగిన అసౌకర్యానికి మన్నించాలని బహిరంగ సభకు వచ్చిన ప్రజలనుద్దేశించి కోరారు. మీ ప్రేమను అభివృద్ధి

వివరాలు 2లో..

## చంద్రబాబు సతీమణి భువనేశ్వరి టార్గెట్‌గా 'డీప్ ఫేక్' ప్రచారం..



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిపై అధికార వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని నారా లోకేశ్ ఖండించారు. శుక్రవారం ఎక్స్ వేదికగా ఈ అంశంపై నారా లోకేశ్ స్పందించారు. సొంత చెల్లి కట్టుకున్న చీరపై కామెంట్ చేసిన సీఎం వైయస్ జగన్... నా తల్లిని వదులుతాడా?

వివరాలు 2లో..



## జగన్ పై మరో బాంబు పేల్చిన షర్మిల

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

వైఎస్ జగన్ తో రాజకీయంగా విభేధిస్తూ సంచలన ఆరోపణలు చేస్తున్న సోదరి వైఎస్ షర్మిల తాజాగా మరో బాంబు పేల్చారు. ఇన్నాళ్లూ కాంగ్రెస్ పార్టీ తనతో పాటు దివంగత మాజీ సీఎం, తండ్రి వైఎస్సార్ పేరును ఆస్తుల కేసులో చేర్చి వేధిస్తోందని జగన్ ఆరోపిస్తుండగా దానికి షర్మిల ఘాటు కౌంటర్ ఇచ్చారు. ఆస్తుల కేసులో వైఎస్ పేరును చేర్చింది కాంగ్రెస్ పార్టీ కాదని, స్వయంగా జగనే అని ఆమె సంచలన ఆరోపణ చేశారు. కాంగ్రెస్ పార్టీ అక్రమాస్తుల కేసులో తనను అరెస్టు చేసి జైలుకు పంపిందని, అలాంటి పార్టీలో షర్మిల చేరిందంటూ జగన్ చేస్తున్న ఆరోపణలకు షర్మిల గుంటూరు

వివరాలు 2లో..

## కొడాలి నాని నామినేషన్‌పై గుడివాడలో వీడిన టెన్షన్

### నామినేషన్లను ఆమోదించిన అధికారులు

**గుడివాడ విశ్వం వాయిస్ న్యూస్**



గుడివాడ, డోన్ వైకాపా అభ్యర్థుల నామినేషన్లను ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఆమోదించారు. కృష్ణా జిల్లా గుడివాడ అసెంబ్లీ వైకాపా అభ్యర్థి, మాజీ మంత్రి కొడాలి నాని నామినేషన్‌పై వివాదం ఏర్పడింది. నామినేషన్ పత్రాల్లో తప్పుడు సమాచారం చేర్చారంటూ రిటర్నింగ్ అధికారికి తెదేపా నేతలు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ కార్యాలయాన్ని క్యాంపు కార్యాలయంగా వినియోగించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. భవనాన్ని అద్దెకిచ్చినట్లు అధికారులు పేర్కొన్న పత్రాలను దీనికి జత చేశారు. తప్పుడు సమాచారమిచ్చిన నాని నామినేషన్‌ను తిరస్కరించాలని కోరారు. కొడాలి

వివరాలు 2లో..

## రమణ దీక్షితులకు హైకోర్టులో ఎదురుదెబ్బ..

### పోలీసులకు కీలక ఆదేశాలు



**తిరుపతి, విశ్వం వాయిస్ న్యూస్:**

టీటీడీ మాజీ ప్రధాన అర్చకుడు రమణ దీక్షితులకు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తమపై ఉన్న కేసును కొట్టివేయాలని ఆయన కోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై విచారణ చేపట్టిన ధర్మాసనం పోలీసులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. సీఆర్పీసీ సెక్షన్ 41ఏ నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని ఆదేశించింది. వ్యాజ్యాన్ని మూసివేసింది. కాగా సోషల్ మీడియా వేదికగా టీటీడీ ఆలయం, అధికారులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని రమణ దీక్షితులపై ఆరోపణలు ఉన్నాయి. టీటీడీ ఐటీ శాఖ ఉద్యోగి మురళి సందీఫ్ ఇచ్చిన ఫిర్యాదుపై గతంలో రమణ దీక్షితులపై తిరుపతి వన్ టౌన్ పీఎస్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులపై రమణ దీక్షితులు హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారం విచారణ జరగగా సుప్రీంకోర్టు మార్గ దర్శకాల ప్రకారం పిటిషనర్‌కు 41ఏ నోటీసు ఇచ్చి విచారణ చేపట్టాలని పోలీసులను హైకోర్డు ఆదేశించింది.



## ప్రాణ హాని ఉంది.. రక్షణ కల్పించండి..

### జేడీ లక్ష్మీనారాయణ ఫిర్యాదు

**విశాఖపట్నం విశ్వం వాయిస్ న్యూస్ :**

విశాఖ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. విశాఖ ఉత్తరం నుంచి జై భారత్ నేషనల్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా జేడీ లక్ష్మీనారాయణ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే తనకు ప్రాణ హాని ఉందని విశాఖ సీపీకి ఫిర్యాదు చేయడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. ఎన్నికల తనను చంపేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. అంతేకాదు కొన్ని ఆధారాలను సైతం సీపీకి అందజేశారు. తనకు రక్షణ కల్పించాలని సీపీని జేడీ లక్ష్మీనారాయణ కోరారు. కాగా గత ఎన్నికల్లో జేడీ లక్ష్మీనారాయణ జనసేన తరపున విశాఖ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారు. అయితే ఆ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. ఇటీవల జై భారత్ నేషనల్

వివరాలు 2లో..

## ఏపీలో భారీగా నామినేషన్ల తిరస్కరణ..

**విశాఖపట్నం విశ్వం వాయిస్ న్యూస్ :**




ఏపీలో నామినేషన్ల పరిశీలన కొనసాగుతోంది. గురువారం వరకూ రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో శుక్రవారం నుంచి నామినేషన్లను అధికారులు పరిశీలించి ఫైనల్ చేస్తున్నారు. అయితే కొన్ని తప్పుల కారణంగా పలువురి నామినేషన్లను తిరస్కరించారు. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ స్థానాలకు మొత్తం 5 వేల 993 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇప్పటివరకూ 580 నామినేషన్లకు అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 283 నామినేషన్లను తిరస్కరించారు. 25 ఎంపీ స్థానాలకు గాను 11 వందల 3 నామినేషన్లు వేశారు. వీటిలో 64 నామినేషన్లు ఆమోదం పొందగా 18 తిరస్కరణకు గురయ్యాయి. దీంతో పలుచోట్ల అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేశారు. పేపర్లు

వివరాలు 2లో..

## ముగిసిన రెండో విడత పోలింగ్.. ఓటింగ్ శాతాలు ఇలా..!

దిల్లీ: సార్వత్రిక ఎన్నికల సమరంలో రెండో విడత పోలింగ్ ముగిసింది. పలుచోట్ల స్వల్ప ఉద్రిక్తతలు మినహా ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయింది. రెండో విడత ఎన్నికల్లో భాగంగా దేశంలోని 13 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లోని 88 లోక్‌సభ స్థానాల్లో ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. ఛత్తీస్‌గఢ్‌లోని పలు సమస్యాత్మక ప్రాంతాల్లో 3 గంటలకే పోలింగ్

వివరాలు 2లో..



# ఎడిటర్ వాయిస్

## అగ్గి రాజేయద్దు!

పశ్చిమాసియా నేడు పెను యుద్ధ విపత్తు అంచున ఉందన్నది నిజం. దీనికి అగ్గి రాజేసే పని చేయొద్దని పశ్చిమ దేశాల ప్రభుత్వాలు ఇజ్రాయిల్కు విజ్ఞప్తి చేశాయి.

ఇటువంటి పైపై విజ్ఞప్తుల వల్ల ప్రయోజనం ఉండదు. దీనికి కచ్చితంగా అంగీకరించేలా యుద్ధోన్మాది నెతన్యాహు మెడలు వంచాలి. గత వారాంతంలో 300 డ్రోన్లు, క్షిపణులతో తమపై దాడి చేయడం ద్వారా ఇరాన్ కవ్వింపు చర్యకు పాల్పడిందని ఇజ్రాయిల్ నిందిస్తోంది. సిరియా రాజధాని డమాస్కస్లోని ఇజ్రాయిల్ కాన్సులేట్లో ఇద్దరు జనరల్స్తో సహా 13 మంది సైనిక అధికారులను, దౌత్యవేత్తలను వైమానిక దాడి ద్వారా చంపేసిన తన అరాచక చర్య గురించి ఇజ్రాయిల్ మాట్లాడదు. దానిని వెనకేసుకొస్తున్న అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇతర పశ్చిమ దేశాలు ఆ ఊసెత్తవు. అంతర్జాతీయ చట్టాల ప్రకారం డమాస్కస్లో కాన్సులేట్పై దాడి ఇరాన్పై జరిగిన దాడే అవుతుంది. ఇజ్రాయిల్ సాగించిన అరాచక చర్యను మాటమాత్రంగా కూడా ఖండించని ఈ దేశాలు ఇరాన్ ప్రతీకార చర్యను మాత్రం వెంటనే ఖండించాయి. డమాస్కస్లో జరిగిన దాడిలో 13 మంది ఇరానీ అధికారులు మరణించారు. దౌత్య కార్యాలయం పూర్తిగా ధ్వంసమైంది. ఇరాన్ ప్రతీకార చర్యలో ఎలాంటి ప్రాణ నష్టం కానీ, విధ్వంసం కానీ చోటుచేసుకోలేదు.

ఇరాన్ ఏదో అకస్మాత్తుగా తీసుకున్న చర్యకాదు ఇది. కొన్ని గంటల ముందే నోటీసు ఇచ్చింది. తన డ్రోన్లను ఇజ్రాయిల్ నిర్వీర్యం చేస్తుందని తెలుసు. ప్రతీకార చర్య తరువాత కాన్సులేట్పై దాడికి వన్టైమ్ పనిష్మెంట్ పూర్తయిందని, దీనిపై గనుక ఇజ్రాయిల్ మళ్లీ దాడి చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. ఇరాన్ను ముగ్గులోకి లాగడం ద్వారా దీనిని ప్రాంతీయ యుద్ధంగా మార్చాలని ఇజ్రాయిల్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే డమాస్కస్లో కాన్సులేట్పై దాడి చేసింది. ఇరాన్ను దుష్ట రాజ్యంగా పశ్చిమ దేశాలు చిత్రిస్తున్నాయి నిజానికి ఈ ప్రాంతంలో దుష్ట రాజ్యం ఏదైనా ఉన్నదీ అంటే అది ఇజ్రాయిలే.

ఇరాన్ డ్రోన్ దాడిని ఇజ్రాయిల్తోబాటు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ అడ్డుకున్నాయని బ్రిటన్ విదేశాంగ మంత్రి డేవిడ్ కెమరాన్ గొప్పగా చెప్పుకున్నారు. ఇజ్రాయిల్కు పలు అంచెల భద్రత కల్పిస్తున్న ఈ దేశాలు గాజాలో ప్రజలను రక్షించడానికి ఎలాంటి రక్షణ ఎందుకు కల్పించలేదు? పశ్చిమ దేశాల కపట వైఖరికి ఇదొక నిదర్శనం.

లెబనాన్, సిరియా, ఇరాక్లపై పలుమార్లు దాడులు చేసి, ఇరాన్ను రెచ్చగొట్టి, మధ్య ప్రాచ్యంలో సంఘర్షణలను పెంచడం ద్వారా అమెరికా, పశ్చిమ దేశాల నుంచి మరింత సాయం పొందడం, దేశీయంగా తన అధికారం కొనసాగించుకోవడం లక్ష్యంగా నెతన్యాహు ఎత్తులు వేస్తున్నాడు. యుద్ధం ఆగితే నెతన్యాహు నేతఅత్వంలోని మితవాద సంకీర్ణాన్ని గద్దె దింపేందుకు సిద్ధంగా ఉన్న ఇజ్రాయిలీలు ఇప్పటికే ఆందోళనలు చేస్తున్నారు. అమాయకులను ఊచకోత కోయడం మినహా, బందీలందరినీ విడిపిస్తానని, హమాస్ నాయకత్వాన్ని నాశనం చేస్తానని పెట్టుకున్న యుద్ధ లక్ష్యాలేవీ నెరవేర్చలేదని, దేశాన్ని అప్రతిష్టపాల్జేస్తున్నారన్న ఆగ్రహం ఇజ్రాయిలీయుల్లో వ్యక్తమవుతోంది. రంజాన్ సందర్భంగానైనా గాజాలో కాల్పుల విరమణకు పిలుపు నిస్తూ ఐరాస భద్రతా మండలి అత్యధిక మెజారిటీతో తీర్మానం చేసినప్పటికీ, ఇజ్రాయిల్ తన దాడులను తీవ్రతరం చేసింది. అమెరికా ఓటింగ్కు దూరంగా ఉండి, తీర్మానం ఆమోదానికి అనుమతించినా ఇజ్రాయిల్ తీరులో మార్పులేకపోవడం అమెరికా, పశ్చిమ దేశాల గుడ్డి మద్దతు ఫలితమే. నెతన్యాహు యుద్ధ నేరాలపై లాటిన్ అమెరికా దేశమైన నికరాగ్వా ఐసిసి బోనులో నిలబెట్టినా, పశ్చిమ దేశాల ఒత్తిళ్లతో శిక్షించలేని దుస్థితిలో ఉంది.

దౌత్యపరంగా తటస్థం అంటూనే పెగాసస్ తదితర స్పైవేర్లతో ఇజ్రాయిల్తో అల్లుకున్న మితవాద బంధాన్ని మోడీ సర్కారు కొనసాగిస్తోంది. ఇంత చేస్తున్నా ఇరాన్ సంయమనం పాటిస్తూనే ఇజ్రాయిల్ నౌకలో ఉన్న భారతీయులు 17 మందిని కలుసుకోవడానికి అనుమతించింది. స్వాతంత్ర్యోద్యమ కాలం నుంచి వస్తున్న పాలస్తీనా అనుకూల వైఖరిని విడనాడడం ద్వారా యూదు దురహంకారానికి మద్దతు ఇవ్వడం దేశానికి ప్రమాదకరం. నౌకలో ఉన్న వారిని త్వరగా స్వదేశాలకు తరలించేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలి. అమెరికా తొత్తుగా మారకుండా స్వతంత్రవైఖరిని తీసుకోవాలి. పాలస్తీనాపై దాష్టీకానికి ఇప్పటికైనా ముగింపు పలకాలి. పశ్చిమ దేశాలు ఇజ్రాయిల్కు ఆయుధాలు అందించడం మానాలి.



ఎడిటర్ : కె. సునీల్కుమార్

# పిఠాపురానికి కడప రౌడీలు, గుండాలు..

## కొణిదెల నాగబాబు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్లో ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో నేతల మధ్య మాటలు తూటాల్లా పేలుతున్నాయి. ముఖ్యంగా అధికార పార్టీ నేతలకి, కూటమి నేతలకు మధ్య పచ్చగడ్డి వేసినా భగ్గుమంటోంది.తాజాగా జనసేన నేత నాగబాబు వైసీపీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ను ఓడించేందుకు, కడప నుండి గుండాలు, రౌడీలను తీసుకువస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కుట్ర వెనక వైసీపీ నేతలు మిథున్ రెడ్డి దాడిశెట్టి రాజా రెడ్డి ఉన్నారని ఆరోపించారు. వారిరువురూ కలిసి పవన్ కళ్యాణ్ను ఓడించేందుకు పన్నాగాలు పన్నుతున్నారని ఆయన మండిపడ్డారు. ఎవరు ఏం చేసినా.. ఎంతమందిని తీసుకొచ్చిన పవన్ను ఓడించడం అసాధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎంతమందిని తీసుకువచ్చినా.. తాము బెదిరేది లేదని స్పష్టం చేశారు. ఎంతమంది వస్తారో రండి.. చూసుకుందాం.. అని ఆయన వైసీపీ నేతలను హెచ్చరించారు

## 30న చంద్రబాబు తెనాలి రాక



**(తెనాలి, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం కోసం ఈనెల 30న సాయంత్రం 5గం?లకు మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు తెనాలి రానున్నారని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన కూటమి ప్రభుత్వంలోతెనాలి నియోజకవర్గంలో పేరుకొన్న సమస్యలు తీర్చి తిరిగి తెనాలికి పూర్వవైభవం తీసుకొనిరావటనికి తాను ఆలపాటి రాజాలు బాబు తో చర్చించి ఓ ప్రణాళికను రూపొందించున్నామన్నారు, ఈ మీడియా సమావేశంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నవరత్నాలు ప్లస్

(మొదటిపేజీ తరువాయి)

కొనసాగుతున్నాయి. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారంనాడు వైసిపి మేనిఫెస్టోను సిఎం వైఎస్ జగన్ ఆవిష్కరించనున్నారు. శుక్రవారంనాడు ఎన్నికల మేనిఫెస్టో కమిటీ మరోమారు సిఎం వైఎస్ జగన్తో భేటీ కానుంది. రేపటి నుంచి సిఎం ఎన్నికల ప్రచారంమరోసారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా ఈనెల 28 నుంచి వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఎన్నికల ప్రచార భేరి మోగించనున్నారు. ప్రతి రోజూ మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరిగే బహిరంగ సభలలో పాల్గంటారు. ఈనెల 28న (ఆదివారం) ఉదయం పది గంటలకు తాడిపత్రిలో నిర్వహించే బహిరంగ సభ ద్వారా ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 12.30 గంటలకు వెంకటగిరిలో, 3 గంటలకు కందుకూరులో జరిగే బహిరంగ సభల్లో పాల్గంటారు. ఈనెల 28వతేదీ నుంచి మే 1 వరకు సీఎం వైఎస్ జగన్ ఎన్నికల ప్రచార షెడ్యూల్ను పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం విడుదల చేసింది. ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించడానికి ఒకరోజు ముందు శనివారం వైఎస్సార్సీపీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయనున్నారు.వైఎస్సార్సీపీ శ్రేణులను ఎన్నికలకు సన్నద్ధం చేస్తూ భీమిలి (ఉత్తరాంధ్ర), దెందులూరు(ఉత్తర కోస్తా), రాప్తాడు (రాయలసీమ), మేదరమెట్ల (దక్షిణ కోస్తా)లలో సీఎం వైఎస్ జగన్ 'సిద్ధం' సభలు నిర్వహించిన విషయం తెఇసిందే. ఎన్నికల తొలి విడత ప్రచారంలో భాగంగా వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయలో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఘాట్ వద్ద నివాళులు అర్పించి మేమంతా సిద్ధం బస్సు యాత్ర చేపట్టిన సీఎం జగన్ బుధవారం శ్రీకాకుళం జిల్లా అక్కవరం వద్ద నిర్వహించిన సభతో ముగించారు. 22 రోజుల పాటు 23 జిల్లాలు, 86 నియోజకవర్గాల్లో 2,188 కి.మీ. మేర సాగిన బస్సు యాత్ర కొనసాగింది. బస్సు యాత్రలో భాగంగా 16 బహిరంగ సభలు జరిగాయి. .

## గతంలో నేను బెంగాల్లో పుట్టి ఉంటాను: ప్రధాని నరేంద్ర మోదీ

(మొదటిపేజీ తరువాయి)

రూపంలో తిరిగి ఇస్తానని హామీనిచ్చారు. "మీరు నాపై చూపిస్తున్న ప్రేమను చూస్తుంటే గత జన్మలో నేనిక్కడ పుట్టానేమోనని లేదా వచ్చే జన్మలో ఇక్కడైనా పుడతానేమోనని అనిపిస్తోంది" అని మోదీ అన్నారు. ఇటీవల పశ్చిమ బెంగాల్ లోని కలకత్తా హైకోర్టు 26 వేల ఉద్యోగాలను రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పు టీఎంసీ అవినీతి రాజకీయాలకు పరాకాష్ఠ అని మోదీ అన్నారు. కుంభకోణాలకు టీఎంసీ పర్యాయపదంగా మారిందన్నారు. ఆ పార్టీ కుంభకోణాల్లో మునిగితేలుతుంటే బెంగాల్ లోని యువత ఉద్యోగాల్లేక రోడ్లమీద తిరుగుతున్నారని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. టీఎంసీ పార్టీ బెంగాల్ యువత భవిష్యత్తుతో ఆటలాడుకుంటుందని విమర్శించారు.

## చంద్రబాబు సతీమణి భువనేశ్వరి టార్గెట్గా 'డీప్ ఫేక్' ప్రచారం..

(మొదటిపేజీ తరువాయి)

ఇంకెంత కాలం ఈ ఫేక్ ఎడిట్స్తో బ్రతుకుతావు జగన్? అంటూ నారా లోకేశ్ సూటిగా ప్రశ్నించారు.'నిజం గెలవాలి' యాత్ర ద్వారా రాష్ట్రవ్యాప్త పర్యటనలతో ఆదరణ పొందిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిపై అధికార వైసీపీ అక్కసు వెళ్లగక్కుతోంది. ఎన్నికల వేళ దుష్ప్రచారానికి తెరలేపింది. డీప్ ఫేక్ వీడియోలు, ఆడియోలను ఉపయోగించి 'దళితులను నారా భువనేశ్వరి' దూషించినట్టుగా చిత్రించే ప్రయత్నం చేస్తోంది. దళితులను దూషించినట్లు నారా భువనేశ్వరి వాయిస్తో ఓ ఆడియో అటు మీడియా, ఇటు సోషల్ మీడియాలో వైసీపీ బ్యాచ్ సర్క్యులేట్ చేస్తోంది. ఎన్నికల వేళ పలు సామాజిక వర్గాల ఓట్లను తెలుగుదేశం పార్టీకి దూరం చేయాలనే లక్ష్యంతో ఈ తరహా కుట్రలకు తెర తీసింది

## జగన్ పై మరో బాంబు పేల్చిన షర్మిల

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా ప్రచారంలో కౌంటర్ ఇచ్చారు. వైఎస్సార్ పేరును సీబీఐ ఛార్జిషీట్ లో చేర్చింది కాంగ్రెస్ పార్టీ కాదని, స్వయంగా తన అన్న వైఎస్ జగనే అని ఆమె వెల్లడించారు. తన లాయర్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి ద్వారా వైఎస్సార్ పేరును ఛార్జిషీట్ లో జగన్ చేర్చించారని ఆమె ఆరోపించారు. ఆస్తుల కేసుల నుంచి బయట పడేందుకు జగన్ కావాలని పిటీషన్ వేయించారని షర్మిల ఆరోపించారు. పొన్నవోలు సుధాకర్ రెడ్డితో హైకోర్టు లో పిటీషన్ వేయించిందే జగన్ రెడ్డి అన్నారు. అదే పోన్నవోలు కి ఇప్పుడు అడ్వకేట్ జనరల్ పదవి ఇచ్చారని గుర్తుచేశారు. ఇది నిజం కాదని దమ్ముంటే జగన్ సమాధానం చెప్పాలన్నారు. వైఎస్సార్ పై ఛార్జిషీట్ లో కాంగ్రెస్ పాత్ర లేదన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పొరబాటున వైఎస్ పేరు చేర్చిందని చెప్పిన షర్మిల ఇప్పుడు మాట మార్చడం విశేషం.

## కొడాలి నాని నామినేషన్పై

## గుడివాడలో వీడిన టెన్షన్

(మొదటిపేజీ తరువాయి)

నామినేషన్పై సాయంత్రం వరకు ఉత్కంఠ నెలకొంది. చివరికి, నామినేషన్ను ఆమోదించినట్టు ఆర్వో తెలపడంతో వైకాపా నేతలు ఊపిరిపీల్చుకున్నారు. నంద్యాల జిల్లా డోన్ వైకాపా అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్రెడ్డి ఎన్నికల అఫిడవిట్పై తెదేపా అభ్యర్థి కోట్ల సూర్యప్రకాశ్రెడ్డి తరఫు న్యాయవాది అభ్యంతరం తెలిపారు. ఆస్తుల వివరాలు పూర్తిగా వెల్లడించలేదని, నామినేషన్ పత్రంలో కొన్ని కాలమ్స్ భర్తీ చేయలేదని ఫిర్యాదు చేశారు. దీంతో బుగ్గన నామినేషన్ ఆమోదించకుండా పెండింగ్లో పెట్టారు. తర్జన భర్జన అనంతరం సాయంత్రానికి నామినేషన్ ఆమోదించారు. ఈ క్రమంలో డోన్ నియోజకవర్గం నుంచి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి దాఖలు చేసిన నామినేషన్పై ఉత్కంఠ వీడింది. నామినేషన్ పత్రంలో ఆస్తుల వివరాలు పొందుపరచలేదంటూ అందిన ఫిర్యాదు మేరకు పెండింగ్లో పెట్టినట్టు వార్తలు వచ్చినప్పటికీ.. బుగ్గన నామినేషన్ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆమోదించారు. నామినేషన్ పత్రంలో ఆస్తుల వివరాలు పొందుపర్చలేదని, కొన్ని కాలమ్స్ పూర్తి చేయలేదని టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి న్యాయవాదులు అభ్యంతరం తెలిపారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. దీంతో సాయంత్రం 5 గంటలలోగా సమాధానం ఇవ్వాలని బుగ్గన న్యాయవాదులకు ఆర్వో నోటీసులు జారీ చేశారు.బుగ్గన లాయర్లు ఇచ్చిన సమాధానంతో సంతృప్తి చెందిన ఆర్వో చివరి నిమిషంలో నామినేషన్ను ఆమోదించారు. అయితే తమకు తెలియజేయకుండా నిబంధనలకు విరుద్ధంగా మంత్రి బుగ్గన నామినేషన్ను ఎన్నికల అధికారి ఆమోదించారని కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి అడ్వకేట్స్ ఆరోపించారు.

## ప్రాణ హాని ఉంది.. రక్షణ కల్పించండి..

(మొదటిపేజీ తరువాయి)

పార్టీని స్థాపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతుండటంతో విశాఖ ఉత్తరం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సమయంలో తనకు ప్రాణహాని ఉందని విశాఖ సీపీకి జేడీ లక్ష్మీనారాయణ ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది.

## ఏపీలో భారీగా నామినేషన్ల తిరస్కరణ..

(మొదటిపేజీ తరువాయి)

సరిగ్గా ఉన్నా అధికారులు నామినేషన్లు తిరస్కరించారని ఆరోపించారు. అధికార పార్టీకి అనుకూలంగా అధికారులు వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు. అయితే అధికారులు మాత్రం ఈసీ నిబంధనల ప్రకారమే నడుచుకుంటున్నామని స్పష్టం చేశారు. ఎన్నికల అఫిడవిట్లో తప్పుడు సమాచారం నమోదు చేయడంతో పలువురి నామినేషన్లను తిరస్కరించామని తెలిపారు. మిగిలిన నామినేషన్లను కూడా పరిశీలిస్తామని అధికారులు స్పష్టం చేశారు.?కాగా ఏపీలో మే 13న ఎన్నికలు జరగనున్నాయి. జూన్ 4న ఫలితాలు విడుదలకానున్నాయి. దీంతో అన్ని పార్టీలు ఎన్నికలకు సిద్ధమయ్యాయి. వైసీపీ ఒంటరిగా పోటీ చేస్తుండగా.. బీజేపీ, టీడీపీ, జనసేన కూటమిగా ఎన్నికల బరిలో నిలుస్తోంది. అయితే అభ్యర్థులందరూ నామినేషన్లు దాఖలు చేశారు. వీరితో పాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం నామినేషన్లు వేశారు. ప్రస్తుతం నామినేషన్ల పరిశీలిన జరుగుతోంది. చివరి తేదీ వరకూ ఈ ప్రక్రియ కొనసాగుతోంది.? అధికారులు ఆమోదం తెలిపిన అభ్యర్థులు మాత్రమే ఎన్నికల్లో పోటీ చేయాల్సి ఉంటుంది. అభ్యంతరాలు వ్యక్తమయితే అధికారుల నిర్ణయంపై అభ్యర్థుల భవితవ్యం ఉంటుంది.?

## ముగిసిన రెండో విడత పోలింగ్..

### ఓటింగ్ శాతాలు ఇలా..!

(మొదటిపేజీ తరువాయి)

ముగించారు. సమయం ముగిసినప్పటికీ పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లలో వేచి ఉన్నవారికి ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. సాయంత్రం 5 గంటల వరకు 61 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు. కేరళ, పశ్చిమ బెంగాల్లోని కొన్ని పోలింగ్ బూత్లలో ఈవీఎంలలో లోపాలు, బోగస్ ఓట్లతో కొన్ని ఇబ్బందులు తలెత్తాయి. మరోవైపు, ఉత్తర్ప్రదేశ్లోని మథుర, రాజస్థాన్లో బన్స్వారా, మహారాష్ట్ర, త్రిపురలోని పర్భానిలలో పలు గ్రామాల్లో వివిధ కారణాలతో ఓటర్లు పోలింగ్ను బహిష్కరించి నిరసన తెలిపారు.

**రాష్ట్రాల వారీగా పోలింగ్ శాతాలు ఇలా.. (ఓటర్ టర్న్ అవుట్ యాప్ ప్రకారం..)**

సాయంత్రం 5గంటల వరకు ఉన్న సమాచారం ప్రకారం.. అస్సాంలో 70.66 శాతం పోలింగ్ నమోదు కాగా.. బిహార్లో 53.03, ఛత్తీస్గఢ్ 72.13, జమ్మూకశ్మీర్ 67.22, కర్ణాటక 63.90, కేరళ 63.97, మధ్యప్రదేశ్ 54.83, మహారాష్ట్ర 53.51, మణిపుర్ 76.06, రాజస్థాన్ 59.19, త్రిపుర 77.53, ఉత్తరప్రదేశ్ 52.74, పశ్చిమబెంగాల్ 71.84 శాతం చొప్పున పోలింగ్ నమోదైంది. మూడో దశ ఎన్నికలు 12 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లోని 94 నియోజకవర్గాల్లో మే 7న జరగనున్నాయి. మొత్తం ఏడు దశల్లో సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత జూన్ 4న ఓట్ల లెక్కింపు జరగనుంది.

**ఇప్పటివరకు ఎన్నికలు పూర్తయిన రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలివే..**

తమిళనాడు(39), కేరళ(20), రాజస్థాన్ (25), త్రిపుర (2), ఉత్తరాఖండ్ (5), అరుణాచల్ప్రదేశ్ (2), మేఘాలయ (2), అండమాన్ నికోబార్ దీవులు (1), మిజోరం (1), నాగాలాండ్ (1), పుదుచ్చేరి (1), సిక్కిం (1), లక్షద్వీప్ (1). తొలి విడతలో 21 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లోని 102 లోక్సభ స్థానాలకు ఎన్నికలు జరగ్గా.. దాదాపు 65.5 శాతం పోలింగ్ నమోదైంది.

**ఓటేసి.. స్ఫూర్తిని చాటారు!**

ఎన్నికల్లో ఓటేసేందుకు ప్రజలు ఎండను సైతం లెక్క చేయకుండా పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. కొత్త ఓటర్లతో పాటు కొత్తగా పెళ్లయిన జంటలు సంప్రదాయ వస్త్రధారణతో పలుచోట్ల పోలింగ్ కేంద్రానికి ఉత్సాహంగా వచ్చి ఓటేశారు. రాజకీయ, సినీ ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. దివ్యాంగులు, వృద్ధులు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న 41 మంది రోగులు పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటేశారు. వారు ఓటేసేందుకు ఆస్పత్రి యాజమాన్యంతో పాటు ప్రభుత్వ అధికార యంత్రాంగం సహకరించింది. అంబులెన్స్ సర్వీసులను అందుబాటులో ఉంచి గ్రీన్కారిడార్లను ఏర్పాటు చేశారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించి, వైద్యుల అనుమతి పొందాకే రోగులను ఓటు వేయడానికి వెళ్లేందుకు పంపించినట్లు ఆస్పత్రి అధికారులు వెల్లడించారు.

# 14వవార్డ్ ఆంధ్రనగర్‌లో భరత్ రామ్ ప్రచారానికి ప్రజల్లో విశేష స్పందన

- నగర అభివృద్ధిని చూసి సిఎం జగన్, ఎమ్మెల్యేగా భరత్, ఎం.పీ గా గూడూరిని గెలిపించండి

- జై జగన్ జై భరత్ అంటూ నినదించిన ప్రజానీకం



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:** స్థానిక 14వ డివిజన్ ఆంధ్రనగర్ లో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. 14వ వార్డు ఇన్చార్జ్ మరియు 4వ క్లస్టర్ అధ్యక్షుడు పెంకే సురేష్ కుమార్ నేతృత్వంలో వార్డు ప్రజలు భరత్ రామ్ కు ఆయనకు గుమ్మడికాయల తో హారతి తీసి కుంకుమ బొట్టు పెట్టీ అపూర్వ ఘనస్వాగతం బ్రహ్మరథం పట్టారు. ఈ సంధర్బంగా ప్రజలను ఉద్దేశించి భరత్ రామ్ మాట్లాడుతూ నగరం లో ఎమ్మెల్యే గా ,ఎమ్మెల్సీ, మేయర్ గా 16 సంవత్సరాలు పాలించారు ఎప్పుడైనా మనం చేసిన అభివృద్ధిని వారు చేశారా లేదు,కూటమి అని ఒక మన ముందుకు వస్తున్న ఆ కూటమి అన్ని రోజులు కలిసి ఉంటారో కూడా వారికే తెలియదు,ఎంతో మంది వస్తారు కానీ రాజమండ్రి నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన జగన్ అన్నకు అలాగే అసెంబ్లీ అభ్యర్థిగా తనను, పార్లమెంటు అభ్యర్థిగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ను గెలిపించాలని కోరారు. అలాగే వార్డ్ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాం మనం గెలిచిన వెంటనే చేసుకుని తీరుతాం,నగరంలో మంచి నీరు విషయం లో ప్రతిరోజూ 24 గంటలు వాటర్ సదుపాయం అందుబాటులోకి తెస్తున్న, యువతకు ఉపాధి, మహిళకు ఆర్థికంగా ఎదగాలి, రాబోయే రోజుల్లో నగరాన్ని మరింత అభివృద్ధి లో ఉంచుతాము అని హామీ ఇస్తున్నా,ప్రజలు స్పందిస్తూ జై జగన్ జై భరత్ అంటూ సంతోషంతో నినాదాలు చేశారు. కాగా అదే డివిజన్ లో భరత్ కు సమాంతరంగా రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు ఇంటింటికి వెళ్లి ఈ ఎన్నికల్లో వైఎస్సార్ సిపి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంధర్బంగా వార్డ్ కు విచ్చేసిన మార్గానీ భరత్ రామ్ కు ఆంధ్రనగర్ ప్రార్థన మందిరం కమిటీ సభ్యులు,మహిళలు,యువత ఆయనకు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘన సత్కారం అందించారు. ఈ కార్యక్రమంలో నగర వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడపా శ్రీహరి,సీనియర్ నాయకులు నందేపు శ్రీనివాస్,14 వ డివిజన్ (మాజీ) కార్పొరేటర్ బాపన సుధారాణి, వార్డ్ పెద్దలు శిరా వెంకటేశ్వరరావు,వైఎస్ఆర్సీపీ మైనార్టీ సెల్ నగర అధ్యక్షుడు అరిపుల్లా ఖాన్,14 వార్డ్ ఎస్సి సెల్ అధ్యక్షుడు జొన్నాడ విల్సన్,కర్రి శ్రీను,కొమ్ము ఏసు,ఈతలపాటి రాజు,కిలారి మోహన్,బోను పండు, పలివెల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అమలాపురం నియోజక వర్గ వై.సి.పి.ఎమ్. పి.మరియు ఎమ్.ఎల్.ఎ.కి.ఓటు ఎందుకు వేయాలి



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం పార్లమెంటు మరియు అసెంబ్లీ నియోజకవర్గాలలో వై సి పి అభ్యర్థులకు ఎందుకు ఓట్లు వెయ్యాలో ఆ నాయకులకి నేను ఉదాహరణకి అడిగే ఒక పన్నెండు పశ్నలకు సమాధానం చెప్పి అప్పుడు ఓట్లు అడిగితే బాగుంటుంది. ఎవరూ తప్పుగా అనుకోవద్దు. ఒక సామాన్య ఓటర్ గా అడుగుతున్నాను. ముందుగా నా పేరు ఆజాద్ నాగ సుధా కొండ మాది అమలాపురం నియోజకవర్గం. డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

**నా మొదటి పశ్న :–** మన కోటిపల్లి నర్సాపురం రైల్వే లైన్ కి రాష్ట్ర ప్రభుత్వ వాటా గురించి మీలో ఒక్కరు అయిన అసెంబ్లీ లో చర్చించి నిధులు సాధించారా దీనికి సమాధానం చెప్పాలి.

**నా రెండవ పశ్న :–** మన అమలాపురం లో ముఖ్యంగా ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్య కు ఏదైనా పరిష్కారం చూపించారా

**మూడవ పశ్న –:** అమలాపురం పట్టణంలో కనీసం ఒక్క వంతెన నిర్మాణం అయిన చేపట్టారా –

**నాలుగవ పశ్న –:** మన జిల్లాలో నిర్మించిన రోడ్లు ఏ ఒక్కటి అయిన పూర్తిగా క్వాలిటిగా నిర్మించారా –

**అయిదవ పశ్న –:** అమలాపురం లో నిర్మించిన బైపాస్ రోడ్డు పక్కల బెర్మ్ వర్క్ చెయించగలిగారా –

**ఆరవ పశ్న –:** అమలాపురం గవర్నమెంట్ హాస్పిటల్ లో అన్ని సదుపాయాలు కల్పించగలిగారా –

**ఏడవ పశ్న –:** డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అందరికి సమానంగా తాగునీరు అందించగలిగారా

**తొమ్మిదవ పశ్న –:** మన జిల్లాలో ఉన్న డంపింగ్ మార్డ్ సమస్య ని పరిష్కారించగలిగారా నేటికి అమలాపురం డంపింగ్ యార్డ్ లో పోగ ఊరంతా వ్యాపిస్తుంది. దానికి శాశ్వత పరిష్కారం చెయ్యగలిగారా

**పదవ పశ్న –:** మన జిల్లాలో డ్రెయినేజీ వ్యవస్థ ని నిర్మించగలిగారా ?

**పదకొండవ పశ్న –:** మన అమలాపురం కి ఒక్క ప్రభుత్వ డిగ్రీ కళాశాల అయిన రప్పించగలిగారా ?

**పన్నెండవ పశ్న :–** మన జిల్లాలో పుష్కలంగా దొరికే ఇసుక ఉచితం అందిస్తాము అన్నారు అందించారా ?

ఇలాంటి మౌలిక సదూపాయలు ఏమైనా కల్పించినట్లు గా ఉంటే అవి తెలిపి అప్పుడు ఓట్లు అడగితే బాగుంటుంది. నా పశ్నలకు వై సి పి నాయకులు గాని కార్యకర్తలు గాని అడిగే మొదటి పశ్న ఏమిటంటే గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఇవన్ని చెసిందా అంటారు. దానికి నా సమాధానం ఏమిటంటే వాళ్ళు గతంలో చెయ్యలేకపోయారు కనుకే ఘోరంగా 2019 ఎలక్షన్ లలో ఓడిపోయారు. కనుకే ఇప్పుడు కూడా వాళ్ళు ప్రజల మౌలిక సదుపాయాలు కల్పించలేకపోతే మళ్ళీ తరువాత వారికి ఓటమే ఎదురు అవుతుంది. నా పశ్నలు ఎవరిని విమర్శించటానికి అడగడం లేదు. మా బాధని మీకు తెలపడం కోసం అంతే.... ప్రస్తుతం అధికారం లో ఉండి వై సి పి ప్రభుత్వం కూడ ఏమి చెయ్యలేకపోయింది. గతంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం కూడా చెయ్యలేకపోయింది. ఇరు పార్టీ ల అభ్యర్థులు ఈ సమస్యలు మేము తీరుస్తాము అని ప్రజలకు చట్టబద్ధమైన హమి పత్రం ఇవ్వగలరా చెప్పండి ..... ఇది పార్టీ లకి అతీతంగా అడుగుతున్న పశ్నలు దయచేసి అందరూ అర్థం చేసుకుంటారు అని కొరుకుంటూ ఆజాద్ నాగ సుధా కొండ ఒక సామాన్య ఓటర్ గా ప్రశ్నించారు.

# ఉమ్మడి అభ్యర్థి నిమ్మల రామనాయుడుతో కలసి ప్రచారంలో పాల్గొన్న నల్లా పవన్

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**



పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం ఎన్డీయే కూటమి (టీడీపీ,జనసేన,బీజేపీ) ఉమ్మడి అభ్యర్థి నిమ్మల రామానాయుడుతో కలిసి పాలకొల్లు పట్టణం హౌసింగ్ బోర్డు లో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్ ,రంకిరెడ్డి రామలింగేశ్వరరావు ,గోకరకొండ గంగన్న స్వామి ,యర్రంశెట్టి సతీష్ తదితరులు


# అరచేతిలో అభ్యర్థి సమాచారం

ప్రత్యేక యాప్ ను రూపొందించిన ఎన్నికల సంఘం

'నో యువర్ క్యాండిడేట్ (కేవైసీ)' లో పోటీ చేసే అభ్యర్థుల పూర్తి వివరాలు

నామినేషన్ దాఖలు చేసిన వెంటనే యాప్ లో అప్ లోడ్

క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్, ఆస్తిపాస్తుల వివరాలు అన్నీ లభ్యం




**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికలలో కీలక ఘట్టమైన నామినేషన్ల ప్రక్రియ ఈ నెల 18 నుంచి ప్రారంభమైంది. ఎన్నికలలో పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థులు మంచి ముహూర్తాలు చూసుకుని ఉత్సాహంగా నామినేషన్లు దాఖలు చేసారు. తమ నియోజకవర్గం నుంచి పోటీ చేసే అభ్యర్థి పూర్తి వివరాలు తెలుసుకోవాలనే ఉత్సుకత ప్రతి ఒక్కరికీ ఉంటుంది. అభ్యర్థి స్థిర, చరాస్తులు, కుటుంబ వివరాలు, క్రిమినల్ కేసులు తదితర వివరాలన్నీ తెలుసుకునే వీలును ఎన్నికల సంఘం కల్పించింది. ఇందుకోసం ప్రత్యేక యాప్ ను రూపొందించింది. 'నో యువర్ క్యాండిడేట్ (కేవై సీ)' పేరుతో అప్లికేషన్ ను అందుబాటులో ఉంచింది. స్మార్ట్ ఫోన్ వినియోగదారులు ప్లే స్టోర్, యాప్ స్టోర్లలో డౌన్లోడ్ చేసుకుని అభ్యర్థి వ్యక్తిగత వివరాలతో పాటు క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ ను తెలుసుకో వచ్చు. అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసే సందర్భంగా సమర్పించే అఫిడవిట్ వివరాలను వెంటనే సంబంధిత అధికారులు యాప్ లో అప్ లోడ్ చేస్తారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన మొదటి రోజు నుంచి ఏడో రోజు వరకు రాష్ట్ర వ్యాప్తంగా దాఖలైన నామినేషన్ల వివరాలు యాప్ లో అందుబాటులో ఉన్నాయి. ఆండ్రాయిడ్/ఐ ఫోన్ వినియోగదారులు ప్లే స్టోర్ కు వెళ్లి నో యువర్ క్యాండిడేట్ యాప్ డౌన్ ఇన్ స్టాల్ చేసుకోవాలి.

ఇన్ స్టాల్ పూర్తయిన తర్వాత ఓపెన్ చేయగానే ప్రొసీడ్ ఆప్షన్ డిస్ ప్లే అవుతుంది. యాప్ లోకి వెళ్లిన తర్వాత సెలెక్ట్ క్రిటేరియా ఆప్షన్ చూపిస్తుంది. దానిపై క్లిక్ చేయాలి. అందులోకి వెళ్లి పార్లమెంట్, నియోజకవర్గం, ఏ సంవత్సరానికి సంబంధించిన వివరాలు కావాలో ఆ ఇయర్ ను సెలెక్ట్ చేసుకోవాలి. స్టేట్, నియోజకవర్గ వివరాలను సెలెక్ట్ చేసి సబ్మిట్ చేయగానే ఆ నియోజకవర్గంలో ఎవరెవరు నామినేషన్ దాఖలు చేశారో వివరాలు డిస్ ప్లే అవుతాయి. అందులో మనం తెలుసుకోవాల్సిన అభ్యర్థిపై క్లిక్ చేస్తే ఆయన సమర్పించిన అఫిడవిట్ వస్తుం ది. దాన్ని డౌన్లోడ్ చేసుకుని ఆ అభ్యర్థి పూర్తి వివరాలను మనం వెంటనే తెలుసుకోవచ్చు. ప్రస్తుతానికి ఈ యాప్ లో 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల నుంచి ఆ తర్వాత జరిగిన ఎన్నికల సమాచారం అందుబాటులో ఉంది.

# ఎమ్మెల్యేగా గెలిపిస్తే త్రాగు నీటిని స్వచ్ఛమైన గోదావరి జలాలు అందిస్తా

- జైభారత్ పార్టీ తరపున రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కృష్ణచైతన్య పోటీ - కృష్ణ చైతన్య నామినేషన్ దాఖలు




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:** తనను రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపిస్తే రాజమండ్రి 50 వార్డులోని ప్రజలకు స్వచ్ఛమైన గోదావరి జలాలను త్రాగునీటిని అందిస్తానని సిబిఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ స్థాపించిన జై భారత్ పార్టీ తరపున రాజమండ్రి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కృష్ణ చైతన్య అన్నారు. గురువారం ఆయన రాజమండ్రి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను ప్రజల సమస్యలపై అనేక ఉద్యమాలు చేశానని గుర్తు ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా కోసం రిలే నిరాహార దీక్ష చేశానని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలంటూ ఉద్యమించానని అన్నారు. లోక్ సత్తా పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించానని వివరించారు. ఉద్యమాలు ప్రజల సమస్యలపై చేస్తున్న పోరాటం చూసి జై భారత్ పార్టీ వ్యవస్థాపకులు జేడీ లక్ష్మీనారాయణ రాజమండ్రి ఎమ్మెల్యే అభ్యర్థిగా సీటు కేటాయించారని తెలిపారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే పూర్తిస్థాయిలో రాజమండ్రి సమస్యలు పరిష్కరించండి కృషి చేస్తానని అన్నారు. రాజమండ్రి అర్బన్ రూరల్ ప్రాంతాలలో నివసిస్తున్న 50 శాతం పైగా ప్రజలకు గోదావరి నీరు అందడం లేదన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సగం పైగా వార్డులలో సురక్షితమైన మంచినీరు అందడం లేదని స్పష్టం చేశారు. ఒక కుటుంబం సగటున 50 రూపాయలు పెట్టి మినరల్ వాటర్ కొంటున్నారని నెలకు రూ 1500 చొప్పున సంవత్సరానికి రూ 18000 అవుతుందని ప్రభుత్వం ఇస్తున్న ఇస్తున్న పథకాలు రూ 15000 నుంచి 18 వేల రూపాయలు వీటికి సరిపోతుందా అని ప్రశ్నించారు. గత 25 సంవత్సరాల నుంచి ముందుచూపు,ప్రణాళిక,లేకపోవడం తో తేలికపాటి వర్షాలకు కూడా నగరంలోని అనేక ప్రాంతాలు ముంపు కు గురవుతున్నాయని వివరించారు. జంతు బెడద సమస్య నియంత్రించడానికి అవసరమైన ఎ.బి.వి,ఎ.ఆర్.వి వ్యాక్సిలను సమర్ధవంతంగా వేయించడంలో రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ విఫలం అయిందని అన్నారు. ఈ కారణంగా రాజమండ్రి పట్టణ పరిధిలో 15వేలకు పైగా కుక్కలు విజృంభిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి పార్లమెంట్ పరిధిలో ఒక మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయడం రాష్ట్ర నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాజమండ్రి కోసం మార్గానీ భరత్ చేసింది ఏమీ లేదని అన్నారు. రాజమండ్రి రైల్వే స్టేషన్ కు వెళ్లే దారిలో ఉన్నటువంటి గవర్నమెంట్ జూనియర్ కాలేజీ నుంచి ఐ ఎల్ టి డి జంక్షన్ చర్చి వరకూ చిన్నపాటి వర్షం పడితేనే ముంపుకి గురవుతుంది ఇక్కడ సరైన డ్రైనేజీ వ్యవస్థను ఎందుకు ఏర్పాటు చేయలేకపోతున్నా రని ధ్వజమెత్తారు. దశాబ్దాల నుంచి ఈ ప్రాంతం ముంపుకు గురవుతూనే ఉందని అన్నారు. నగరంలో పార్కులు ఫాస్ట్ ఫుడ్ కోర్టులు తోనే అభివృద్ధి జరుగుతుందా అని ప్రశ్నించారు. యువతకు మహిళలకు స్థానికంగా ఉపాధి కల్పించేందుకు పరిశ్రమలను తీసుకువస్తేనే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. కల్చరల్ క్యాపిటల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అయిన రాజమండ్రి కి గుర్తింపు తీసుకొచ్చే విధంగా ఏమి చేశారని అన్నారు. స్థానికంగా దొరికే చరిత్రత్మకమైన కట్టడాలు తయారు అయ్యే వస్తువుల గురించి ఇతర రాష్ట్రాలు ఇతర దేశాలలో తెలియజేయాలని అన్నారు. స్థానికంగా తయారు అయ్యే "రత్నం పెన్స్" గురించి ఎంతమందికి తెలుసని అన్నారు. తను రాజమండ్రి ఎమ్మెల్యేగా గెలిపిస్తే రాజమండ్రి లోని డ్రైనేజీలు, రోడ్లు, చరిత్ర కట్టడాలు పరిరక్షించడంతోపాటు వాణిజ్య ప్రాంతమైన రాజమహేంద్రవరానికి రోజు వేల సంఖ్యలో లారీ ఇతర వాహనాలు వస్తూ వెళ్తూ ఉంటాయి. డ్రైవర్లకు విశ్రాంతి తీసుకోవడానికి షెడ్డు ఏర్పాటు చేస్తామన్నారు.

# అభివృద్ధి ,సంక్షేమం గుర్తించి జగన్ ని మళ్ళీ సీఎం చేద్దాం

- రాజమండ్రి అభివృద్ధిని చూసి భరత్ రామ్ ని ఎమ్మెల్యేగా,ఎంపీగా డా గూడూరి శ్రీనివాస్ ని గెలిపిద్దాం

- 6వ వార్డు ఇంటింటి ప్రచారంలో చిరునవ్వుతో స్వాగతిస్తున్న ప్రజలు - - వైసిపికి అత్యధిక మెజార్టీ ఖాయం - బురిడి త్రిమూర్తులు



**రాజమహేంద్రవరం,విశ్వంవాయిస్ దినపత్రిక:** వైఎస్ఆర్సీపీ 6వవార్డ్ ఇంఛార్జి బురిడి త్రిమూర్తులు ఆధ్వర్యంలో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఉదయం నుంచి వార్డ్ లో తోటవీధి ప్రాంతంలో మహిళలు, యువత, పెద్దలతో కలిసి కరపత్రాలు పంపిణీ చేసారు. జగన్ ని మరోసారి సీఎంగా చేయాలనీ, ఇందుకోసం ఎంపీ గా పోటిచేస్తున్న డా. గూడూరి శ్రీనివాస్ ని, రాజమండ్రి ఏంఎల్ఏ అభ్యర్థిగా మార్గాని భరత్ రామ్ నీ గెలిపించాలని కోరారు. మైనార్టీ సెల్ నాయకులు ఖాదర్, వైఎస్ఆర్సీపీ మహిళలు నాయకురాలు పెండ్యాల కుమారి, ఇసుకపల్లి అన్నపూర్ణ దేవి,ఆర్ రమాదేవి, ఏ రాజ్యలక్ష్మి, కొత్తలంక రమణమ్మ, టి శివ, సురేష్, పండు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్బంగా బురిడి త్రిమూర్తులు మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పలు సంక్షేమ పథకాలను అమలుచేసి,నేరుగా లబ్ధిదారుల ఖాతాలో సంక్షేమ పథకాల సొమ్ము జమచేయడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసారని అన్నారు. అందుకే జగన్ ని మరోసారి సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజమండ్రిని అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన ఎంపీ భరత్ రామ్ ని సిటీ ఎమ్మెల్యేగా , అలాగే డా గూడూరి శ్రీనివాస్ ని ఎంపీగా గెలిపించుకోవాలన్నారు. ఇందుకోసం ఇంటింటి ప్రచారం చేస్తుంటే, ప్రజలు చిరునవ్వుతో స్వాగతిస్తున్నారని అన్నారు. ఆరవ వార్డులో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత భరత్ దేనని, తెలుగుదేశం వాళ్ళు ఏవిధమైన అభివృద్ధి చేయలేదని, కూడా ప్రజలు గుర్తుచేస్తున్నారని అందుకే తప్పకుండా వైసిపి అభ్యర్థులను గెలిపిస్తామని చెబుతున్నారని అన్నారు. తమ వార్డు లో వైసిపికి అత్యధిక మెజార్టీ ఖాయమని ఆయన అన్నారు. ఇందుకోసం చిత్తశుద్ధితో కృషిచేస్తున్నామని త్రిమూర్తులు చెప్పారు.

# అవినీతి వైసీపీని గద్దె దించాలి...

పరిశ్రమలు లేవు... రోడ్లు లేవు...

ప్రజాగళం ఎన్నికల పర్యటనలో ఎమ్మెల్యే వేగుళ్ళ...



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతుందని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు విమర్శించారు. వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఐదేళ్లలో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని అవేదన వ్యక్తం చేశారు. కొత్తగా పరిశ్రమలు రాక, రోడ్లు వెయ్యకపోతే అభివృద్ధి ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ప్రజాగళం ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలం చెల్లూరు గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ ఈ ఐదేళ్ల వైసీపీ పాలనలో ల్యాండ్, శాండ్, లిక్కర్ మాఫియా ద్వారా కోట్లు దోచుకున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాగానే స్కామ్ చేసి దోచుకున్న వాళ్లంతా జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. కూటమి విజయం ద్వారా ఏపీని అభివృద్ధి చేసుకోవచ్చునన్నారు. చంద్రబాబు సీఎం అయితే రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. తద్వారా నిరుద్యోగ సమస్య పరిష్కారం కావడమే కాకుండా ప్రజల జీవన సరళి ఎంతో మెరుగవుతుందని పేర్కొన్నారు. కేంద్రంలో నరేంద్రమోడీ, రాష్ట్రంలో పవన్ కళ్యాణ్, చంద్రబాబు లాంటి విజనరీ లీడర్ షిప్ మన రాష్ట్రానికి అవసరమన్నారు. జనసేన, బీజేపీ, టీడీపీ కూటమి గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గా తనను, ఎంపీ గా గంటి హరీష్ మాధూర్ ను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్స్ పరిశీలించిన పోలీస్ అబ్జర్వర్ చంద్రకాంత్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** పోలీస్ అబ్జర్వర్ గా అమలాపురం పార్లమెంట్ కు నియమితులైయిన కర్ణాటక కేడర్ ఐ పి ఎస్ అధికారి చంద్రకాంత్ శుక్రవారం స్ట్రాంగ్ రూమ్స్ ను పరిశీలించారు. శ్రీనివాస ఇంజనీరింగ్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన రూమ్స్ పరిశీలన తో పాటు చుట్టూ భద్రత తదితర అంశాలను డీఎస్పీ మహేశ్వర రావు ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన సమస్యత్మకా పోలింగ్ స్టేషన్లు గా గుర్తింపు పొందిన ఈదరపల్లి, జనుపల్లి గ్రామాలను సందర్శించారు. అయన వెంట ఏ ఎస్ పి భాషా, డిఎస్పీ మహేశ్వర రావు , రూరల్ సీఐ వీరబాబు, పట్టణ సీఐ క్రిస్టోఫర్ తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల కు సంబంధించి ఏమయినా ఫిర్యాదు లు ఉంటే నేరుగా తన పర్సనల్ నెంబర్ కు ఫోన్ చేయాలని అబ్సర్వ్ చంద్రకాంత్ కోరారు. నెంబర్....( 78932 56556).....

# నర్మద నది పుష్కరాలకు నిత్యావసరాలు పంపించిన శ్రీదేవీ ఆర్యవైశ్య కల్యాణమండపం ప్రతినిధులు

- పుష్కరాలకు వెళ్ళే యాత్రికులకు అక్కడ ఉచిత వసతి,భోజన సదుపాయం కల్పిస్తాం.
- ఆదివాసీ ధర్మశాలలో రూముల కోసం సంప్రదించండి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** మధ్యప్రదేశ్ లోని ఓంకారేశ్వరం లో మే 1వ తేదీ నుంచి 12 వరకు జరగనున్న పుష్కరాలకు వెళ్ళే యాత్రికులకు అక్కడ ఉచిత వసతి,భోజన సదుపాయాలు కల్పించనున్నట్లు దేవీ చౌక్ లోని శ్రీదేవీ ఆర్యవైశ్య కల్యాణమండపం పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్, కార్యదర్శి గట్టుపల్లి సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి జల్దు వరప్రసాదరావు, కమిటీ సభ్యులు పామెర్ల సత్యనారాయణ, ఓ.వెంకట్రావు తెలిపారు. దీనికి సంబంధించి శుక్రవారం ఉదయం ఇక్కడినుంచి మధ్యప్రదేశ్ లోని ఆదివాసీ ధర్మశాలకు (సత్రం) నిత్యావసర వస్తువులు పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజమండ్రి నుంచి వెళ్ళే పుష్కర యాత్రికులకు ఓంకారేశ్వరం బస్టాండ్ సమీపంలోని ఆదివాసీ ధర్మశాలలో వసతి, అన్నప్రసాద ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. రూమ్స్ కావలసినవారు టి.మల్లికార్జునరావు- 9948363749,ఎం.ఖద్ర రావు-9290730122 ,ఎ.వి.మల్లికార్జునరావు- 9440574764 సెల్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## డబ్బు కోసం సినిమాల్లో నుంచి రాజకీయాల్లోకి వచ్చావా పవన్ కల్యాణ్?: ముద్రగడ పద్మనాభం

### ఉండిలో వైసీపీ కాపు కార్యకర్తలతో సమావేశం



**ఉండి, విశ్వం వాయిస్ న్యూస్**
వైసీపీలో చేరినప్పటి నుంచి జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై కాపు నేత ముద్రగడ పద్మనాభం పదునైన విమర్శలు చేస్తున్నారు. తాజాగా ఆయన మాట్లాడుతూ... డబ్బుల కోసం సినిమాల నుంచి రాజకీయాల్లోకి వచ్చావా పవన్? అని ప్రశ్నించారు. కాపు ఉద్యమ సమయంలో ఘోరమైన అవమానాలను చంద్రబాబు చేశారని... కాపు ఉద్యమాన్ని అణచి వేసిన చంద్రబాబుతో పవన్ చేతులు కలిపారని విమర్శించారు. తనను, తన భార్య, కోడలు, పిల్లలను 14 రోజులు జైల్లో మాదిరి బంధించారని మండిపడ్డారు. తాగడానికి మంచినీళ్లు కూడా ఇవ్వలేదని, వాష్ బేసిన్ లోని నీళ్లనే తాగామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉండిలో వైసీపీ కాపు కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముద్రగడ, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు హాజరయ్యారు.
తమ కుటుంబాన్ని చంద్రబాబు హింసిస్తుంటే... ఆయనను పవన్ కల్యాణ్ ఒక్కరోజు కూడా ప్రశ్నించలేదని ముద్రగడ విమర్శించారు. జగన్ పిలుపు మేరకు వైసీపీలో చేరిన తనను నానా బూతులు తిట్టిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి వ్యక్తులను తాను ఎందుకు ఫాలో అవ్వాలని ప్రశ్నించారు. ఏ స్థాయిలో ఉన్నావని నీ దగ్గరకు నేను రావాలని పవన్ ను ఉద్దేశించి అడిగారు. మీకొక ఎమ్మెల్యే అయినా ఉన్నాడా? అని ఎద్దేవా చేశారు. కనీసం రాష్ట్ర వ్యాప్తంగా అయినా పోటీ చేస్తున్నావా? అని అడిగారు.

# తెలుగు దేశం పార్టీకి యనమల కృష్ణుడు రాజీనామా

## వైసీపీలో శనివారం చేరికకు రంగం సిద్ధం...!?

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**
ఆంధ్రప్రదేశ్ ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గర పడుతున్నకొద్దీ తాజా రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. పార్టీల మధ్య నేతల గోడదూకుళ్లు సర్వసాధారణం ఐపోయాయి. అయితే తరుచుగా పార్టీలు మారే నేతలు కొందరైతే.. తరాలు మారినా పార్టీలు మారని నేతలు మరికొందరు. కానీ ఈసారి ఆ సీన్ మారుతోంది. 42 ఏళ్ల రాజకీయ బంధాన్ని, సోదరుడితో అనుబంధాన్ని తెంచుకుని పార్టీ మారేందుకు సిద్ధమయ్యారు ఓ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత. ఆయనే కాకినాడ జిల్లా తుని శాసనసభ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్వితీయ నేత యనమల కృష్ణుడు. ఎన్నికల వేళ టీడీపీకి షాక్ ఇస్తూ.. యనమల కృష్ణుడు ఆ పార్టీకి శుక్రవారం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ఈ మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధినేత చంద్రబాబు నాయుడుకు పంపించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ సమక్షంలో ఆ పార్టీలోకి యనమల కృష్ణుడు శనివారం చేరనున్నారు. పార్టీ కండువా కప్పుకోనున్నారు. తుని నియోజకవర్గం నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మంత్రి దాడిశెట్టి రాజా పోటీ చేస్తున్నారు. కృష్ణుడి చేరికకు రాజా కూడా గ్రీన్ సిగ్నల్ ఇవ్వటంతో వీరిద్దరి మధ్య సయోధ్య కుదిరినట్లు అయింది. 2014, 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి దాడిశెట్టి రాజా గెలిచారు. ఈసారి కూడా ఆయనే బరిలో ఉండగా ఎన్.డి.ఎ. కూటమి అభ్యర్థిగా యనమల దివ్య పోటీ చేస్తున్నారు. కీలమైన ఎన్నికల వేళ యనమల రామకృష్ణుడు సొంత సోదరుడు యనమల కృష్ణుడు వేరే పార్టీలోకి మారటం తాజా చర్చనీయాంశంగా మారింది.



**మరోసారి తుని సీటు ఆశించి భంగపడి**

తెలుగు దేశం పార్టీ మాజీ మంత్రి యనమల రామకృష్ణుడికి యనమల కృష్ణుడు సోదరుడు అవుతాడు. తుని నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ బాధ్యతలు వీరిద్దరే చూసేవారు. తుని అసెంబ్లీ స్థానం నుంచి యనమల రామకృష్ణుడు ఆరుసార్లు గెలవడంలో తమ్ముడు యనమల కృష్ణుడు చాలా కీలకంగా వ్యవహరించారు. ఆ తర్వాత 2014, 2019 ఎన్నికల్లో తుని శాసన సభ నియోజకవర్గం తెలుగుదేశం తరఫున పోటీ చేసిన తమ్ముడు యనమల కృష్ణుడు ఆ రెండు సార్లూ కూడా ఓటమి పాలయ్యారు. ఇక ఈ 2024 ఎన్నికల్లోనూ మరోసారి ఇదే స్థానం నుంచి తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని భావించారు. అయితే పార్టీ అధిష్టానం ఆయనకు షాక్ ఇచ్చింది. కానీ పార్టీ అధినాయకత్వం ఈసారి టికెట్‌ను యనమల రామకృష్ణుడు కూతురు యనమల దివ్యకు కేటాయించింది. దీంతో యనమల కృష్ణుడు అసంతృప్తికి గురయ్యారు. ఫలితంగా గతంలో ఓ సారి పార్టీ మారుతున్నట్టు ప్రకటించారు. దీంతో దిగొచ్చిన అధిష్టానం, పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు వెంటనే దిద్దుబాటు చర్యలకు దిగి వచ్చే ఎన్నికల్లో ముందుండి నియోజకవర్గం పార్టీని, పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని యనమల దివ్యను గెలిపించు. పార్టీ అధికారంలోకి వచ్చాక ఎమ్.ఎల్.సీ. వంటి నామినేటెడ్ పదవిని నీకు ఖచ్చితంగా ఇస్తామని కృష్ణుడుని బుజ్జగించారు. దీంతో అప్పట్లో కృష్ణుడు తన రాజీనామాను భేషరతుగా ఉపసంహరించు కున్నారు. పార్టీలోనే ఉంటున్నట్టు మీడియా ద్వారా కృష్ణుడు ప్రకటించారు. ఐతే పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న దివ్య మాత్రం కృష్ణుడుని ప్రచారంలో కలుపుకుని పోకపోవడం, కృష్ణుడి అంచనా ప్రకారం మళ్ళీ తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశం కనిపించక పోడంతో పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగా మౌనంగా ఉన్నారు. ఎట్టకేలకు ఇటీవలే వైసీపీ నేతలతో చర్చలు జరిపారు. సఫలీకృతం అయ్యారు.

**పార్టీకి దూరం చేసేందుకు యత్నిస్తున్నారు ...**

పార్టీకి రాజీనామా ప్రకటించిన సందర్భంగా యనమల కృష్ణుడు మీడియాతో మాట్లాడారు. తెలుగు దేశం పార్టీ మోసపూరిత రాజకీయాలను వదలక తప్పడం లేదని, తనను దూరం పెట్టాలని కొందరు దురుద్దేశంతో పని చేశారని యనమల కృష్ణుడు ఆరోపించారు. అందుకే తెలుగుదేశంతో ఉన్న 40 ఏళ్ల రాజకీయ బంధానికి దూరం కావాల్సి వచ్చిందని కృష్ణుడు చెప్పుకొచ్చారు. పార్టీని వీడటం బాధగా ఉన్నప్పటికీ తప్పటం లేదన్నారు. 42 ఏళ్లు పార్టీ కోసం పని చేశానని, ఐనా తాను ఏనాడూ పదవులను ఆశించ లేదన్నారు. జగన్ ఆహ్వానం మేరకు వైసీపీలో చేరతానని పేర్కొన్నారు. తునిలో వైసీపీ గెలుపు కోసం పని చేస్తానని స్పష్టం చేశారు.



# నాకోసం 40 మంది ఎర్రచందనం స్మగ్లర్లను దింపారట..

- రాజోలులో వారాహి విజయభేరి సభ
- హాజరైన పవన్ కల్యాణ్
- జనసేనలో తాను మొదటితరం నాయకుడ్ని అని వెల్లడి
- జగన్ లా వారసత్వం అందుకుని రాలేదని వ్యాఖ్యలు
- తాను ఏ రోజూ డబ్బు కోసం వెంపర్లాడలేదని స్పష్టీకరణ
- ఆత్మగౌరవం కోసం ప్రాణాలైనా వదిలేస్తానని ఉద్ఘాటన

**రాజోలు, విశ్వం వాయిస్ న్యూస్**
కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మలికిపురంలో ఏర్పాటు చేసిన వారాహి విజయభేరి సభకు జనసేనాని పవన్ కల్యాణ్ హాజరయ్యారు. జనసేన పార్టీలో తాను మొదటి తరం రాజకీయ నాయకుడ్ని అని వెల్లడించారు. జగన్ లాగా తాతలు, తండ్రుల నుంచి, 150 సంవత్సరాల నుంచి ఉన్న కాంగ్రెస్ నుంచి వచ్చినవాడ్ని కాదని అన్నారు. ఓ చిన్నపాటి ఉద్యోగి కొడుకునని, ప్రజల అభిమానంతో నటుడిగా ఎదిగానని వెల్లడించారు. 2009లో రాజకీయాల్లోకి వచ్చినా, దాన్ని నిలబెట్టుకోలేకపోయామన్న బాధ ఒకవైపు, రాజకీయాల్లో కొనసాగడం అంత సులభం కాదంటూ వినిపించిన మాటలతో పంతం పట్టి రాజకీయాల్లో కొనసాగానని వివరించారు. ఎవరి ఆసరా లేకపోయినా దశాబ్దకాలంగా పార్టీని నడిపానంటే ప్రజలు ఇచ్చిన బలమే అందుకు కారణమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. “జగన్ వెళ్లిపోయే సమయం ఆసన్నమైంది. శ్రీకాకుళం, విజయనగరం, గోదావరి జిల్లాలు, కోనసీమ, రైల్వే కోడూరు, కడప, రాజంపేట, తిరుపతి... ఎక్కడికి వెళ్లినా వైసీపీ ఓడిపోతుంది, ప్రభుత్వం మారిపోతుందన్న విషయం అర్థమైంది.



రాజోలు ప్రాంతం... కోనసీమలోనిది. కొబ్బరిచెట్టును పెద్దకొడుకుగా చూసుకునే నేల ఇది. రాష్ట్ర విభజన సమయంలో అందరి దృష్టి కోనసీమపై ఉంది. కోనసీమ సుభిక్షమైన ప్రాంతం అని తెలంగాణ నాయకులు చెప్పేవారు. మీకు కోనసీమ ఉంది... మాకు అంత అభివృద్ధి చెందిన ప్రాంతం లేదు అని ఆ తెలంగాణ నేతలు చెప్పేవారు. కానీ పక్కనే గోదావరి ప్రవహిస్తున్నప్పటికీ గోదావరి జిల్లాల్లో తాగునీటి సమస్య ఉంది. ముఖ్యంగా కోనసీమ రైతాంగం క్రాప్ హాలిడే ప్రకటించాల్సిన పరిస్థితి వచ్చింది. జనసేన-టీడీపీ-బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చాక రైతాంగం కోసం ఎంత బలంగా నిలబడుతుందో మీరే చూస్తారు. రైతుల గురించి, రైతుల కష్టాలు, సమస్యల గురించి తెలియని అనంతబాబుకు వ్యవసాయ సహకార సంస్థకు చైర్మన్ పదవి ఇచ్చారు. అనంతబాబు అనే వ్యక్తి గురించి మీకు తెలుసు... తనకింద పనిచేసే దళిత డ్రైవర్ ను చంపేసి డోర్ డెలివరీ చేసిన వ్యక్తి. ఇద్దరు వ్యక్తులు కొట్టుకుంటేనే పోలీసులు కేసులు పెడతారు, జగన్ పై గులకరాయి విసిరితే ఓ కుర్రాడ్ని పట్టుకున్నారు. కానీ ఒక దళిత కులానికి చెందిన డ్రైవర్ ను ఎమ్మెల్సీ చంపేసి డోర్ డెలివరీ చేస్తే అతీగతీలేదు. ఇప్పుడదే ఎమ్మెల్సీ రోడ్డుపైకి వచ్చి వైసీపీకి ఓట్లు వేయాలని అడుగుతున్నాడు.

అంబేద్కర్ వంటి మహనీయుడి పేరు కోనసీమ జిల్లాకు పెడితే ఎవరికి అభ్యంతరం ఉంటుంది? కానీ కులాల మధ్య చిచ్చుపెట్టేందుకు వైసీపీ యత్నిస్తోంది. వ్యక్తుల మధ్య గొడవలు కులాల మధ్య గొడవలు అయిపోతున్నాయి. పక్కనే ఉన్న రామచంద్రాపురంలో తోట త్రిమూర్తులు, పిల్లి సుభాష్ చంద్రబోస్ మధ్య గొడవలు ఇలాగే కులాల మధ్య గొడవగా మారాయి.

విజయవాడలో రంగా గారికి, దేవినేని నెహ్రూ గారికి గొడవ కులాల మధ్య గొడవలుగా మారాయి. సమాజంలో ఒక కులం లేకుండా మరో కులం పనిచేయలేదు. రాష్ట్రంలో దుష్టపరిపాలనకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది.

నేను వకీల్ సాబ్ అనే సినిమా చేశాను. నేను ఏ రోజూ డబ్బు కోసం వెంపర్లాడలేదు. నేనొచ్చి వీళ్ల కాళ్లు పట్టుకోవాలంట... అన్నా, జగనన్నా... మీరు కొంచెం కనికరిస్తే నా సినిమాకు డబ్బులు వస్తాయి అని బతిమాలుకోవాలంట! నేను ఒకటే చెప్పా... సినిమా మొత్తం యూట్యూబ్ లో ఫ్రీగా వదిలేస్తాను అని చెప్పా. ఎందుకంటే, ఆత్మగౌరవం అనేది చాలా ముఖ్యం.

ఆత్మగౌరవం కోసం ప్రాణాలు వదిలేసుకుంటాం కానీ... ఎర్రచందనం చెట్లను నరికేవాళ్ల దగ్గర, కులాల మధ్య చిచ్చుపెట్టే వాళ్ల దగ్గర, మెగాస్టార్ చిరంజీవి గారిని తీసుకువచ్చి సీఎం టేబుల్ ముందు కూర్చోబెట్టే వారికి మేం లొంగం. జగన్ ఒకటి గుర్తుపెట్టుకో... ఇది 2009 కాదు... ఇది 2024. తెగించి రాజకీయాల్లోకి వచ్చాం. నాకోసం 40 మంది ఎర్రచందనం స్మగ్లర్లను పిఠాపురం, గోదావరి జిల్లాల్లో దింపారట. ఒకటే చెబుతున్నా... నేను పవన్ కల్యాణ్ ని... ఇలాంటి వాటికి భయపడేవాడ్ని కాను. నాకు అసలు భయాలు ఉండవు... ఒకటే జీవితం. జగన్ లాంటి గూండాలకు, పెద్దిరెడ్డి, మిథున్ రెడ్డి వంటి దోపిడీదారులకు భయపడం. ఓసారి ఢిల్లీలో కేంద్రమంత్రి ఇంట పెళ్లికి వెళితే మిథున్ రెడ్డి నాతో మాట్లాడాడు. పీలేరు, చిత్తూరు ప్రాంతాల్లో బయటి నుంచి ఎవరినీ జోక్యం చేసుకోనివ్వబోమని చెప్పాడు. తమ నియోజకవర్గాల్లో వేలు పెడితే సహించబోమని, తాము ఎవరి జోలికి వెళ్లబోమని మిథున్ రెడ్డి స్పష్టం చేశాడు. నేను ఒకటే అడుగుతున్నా... వారిని ఎవరూ ప్రశ్నించకూడదా? వారు మాత్రం వచ్చి ప్రతి జిల్లాలో వేలు పెడుతుంటారు. మిథున్ రెడ్డి వచ్చి గోదావరి జిల్లాల్లో వేలు పెట్టొచ్చు... మనం మాత్రం వారి ప్రాంతాలకు వెళ్లి మాట్లాడకూడదు. నేను మిథున్ రెడ్డికి, పెద్దిరెడ్డికి, జగన్ కు ఒకటే చెబుతున్నా... ఇక్కడుంది జనసేన... మీకు భయపడే పార్టీ కాదు. మీరు ఒక చెయ్యి ఎత్తితే మేం లక్ష చేతులు ఎత్తుతాం” అంటూ పవన్ కల్యాణ్ హెచ్చరించారు.



## పవన్‌కు మద్దతుగా ప్రచారంలో పాల్గొననున్న వరుణ్ తేజ్..





**పిఠాపురం, విశ్వం వాయిస్ న్యూస్**
జనసేనాని పవన్ కళ్యాణ్?కు మద్దతుగా నిలిచారు హీరో వరుణ్ తేజ్. ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నట్లు జనసేన పార్టీ అధికారికంగా ప్రకటించింది. ఏపీలో ఎన్నికల వేడి వేసవి ఉష్ణోగ్రతల కంటే కూడా రెండు డిగ్రీలు ఎక్కువగా ఉంటోంది. ఒకవైపు అధికార వైసీపీ, మరోవైపు బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థులు ప్రచారంలో వేగం పెంచారు. ఈ తరుణంలోనే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురంలో పోటీ చేయనున్నారు. అక్కడ ఇప్పటికే ప్రచారాన్ని కూడా నిర్వహించారు. తానను గెలిపిస్తే పిఠాపురం నియోజకవర్గానికి ఏం చేస్తానో వివరించారు. ఆ తరువాత పలు నియోజకవర్గాల్లో పవన్ కళ్యాణ్, టీడీపీ అధినేత చంద్రబాబుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. దీంతో తాను పోటీ చేసే నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాలను నాగబాబు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. పవన్ గెలుపుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు ఆయన. ఈ క్రమంలోనే పిఠాపురంలో పవన్ గెలుపుకు దోహదపడేలా ప్రచారంలో రంగులు అద్దుతున్నారు. నాగబాబు తనయుడు వరుణ్ తేజ్ రాజకీయ ప్రచారంలో పాల్గొనేందుకు పార్టీ వర్గాలు సర్వం సిద్దం చేశాయి. శనివారం పిఠాపురం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఈ మేరకు జనసేన పార్టీ అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. ఇది ఇతనికి తొలి రాజకీయ ప్రసంగం కానుంది. ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు సిద్దమైన వరుణ్ తేజ్ ఏలా మాట్లాడుతారు, ఏం చెబుతారన్న ఉత్కంఠ అటు రాజకీయ వర్గాల్లో, సినీ అభిమానుల్లో నెలకొంది. ఈ ప్రచారం గొల్లప్రోలు రూరల్ మండలం తాటిపర్తిలో మధ్యాహ్నం 3 గంటలకు ప్రచారం మొదలు కానుంది. వన్నెపూడి మీదుగా కొడవలి, చందుర్తి మీదుగా దుర్గాడ చేరుకుంటారన్నారు. ఎన్నికల ప్రచార ర్యాలీ, రోడ్ షో, సమావేశాల్లో వరుణ్ తేజ్ ప్రసంగిస్తారని తెలిపారు. ఈ ప్రచారంలో వరుణ్ తేజ్ తో కలిసి పవన్ పాల్గొంటారా లేదా అన్నది తెలియాల్సి ఉంది. ఇప్పటికే నాగబాబు, జానీ మాస్టర్, హైపర్ ఆది, పృథ్వీ, గెటప్ శ్రీను తదితరులు స్టార్ క్యాంపెయినర్లుగా ప్రచారం చేస్తున్నారు.

## పిఠాపురంలో వంగా గీతను గెలిపించండి

### రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వస్తుంది - మాజీ మంత్రి వైసిపి నేత ముద్రగడ పద్మనాభం

**పిఠాపురం, విశ్వం వాయిస్ న్యూస్**
పీఠాపురం నియోజకవర్గం చేబ్రోలు గ్రామంలో మాజీ మంత్రి వైసిపి నేత ముద్రగడ పద్మనాభం పర్యటించారు. ముద్రగడ పద్మనాభం వైసీపీ కార్యకర్తలను కలిసి వైసిపి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



పిఠాపురంలో వంగా గీతను గెలిపించాలని ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చలమల శెట్టి సునీల్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు పేద మధ్యతరగతి కుటుంబాలకు అనేక సంక్షేమ పథకాలు అందించన ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కుతుందన్నారు రాష్ట్రంలో వైసిపి విజయం సాధిస్తుందన్నారు. ముఖ్యమంత్రిగా జగన్ మళ్లీ అధికారంలోకి వస్తారని రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తారన్నారు. కులాలకు మతాలకు అతీతంగా అనేక సంక్షేమ పథకాలు అందించడంతోనే ప్రజలందరూ వైసీపీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ కాంట్రాక్టర్ గణేశుల రాంబాబు, గౌత స్వామి, గణేశుల లచ్చబాబు తదితరులు పాల్గొన్నారు.

# కూటమితో ఎమ్మార్పీఎస్ జతకట్టడం శుభపరిణామం

- ఎస్సీ వర్గీకరణతో మా మాదిగ జాతికి మేలు - ఎస్సీ వర్గీకరణతో మా మాదిగ జాతికి మేలు

- మీడియా సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు - ఆదిరెడ్డి శ్రీనివాస్




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**
మాదిగల కోసం మంచి ఆలోచనలతో ముందుకు వచ్చి తమను కలుసుకుని వెళుతున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తమకు హీరో అయితే...తమ ఓట్లతో గద్దెనెక్కి అనంతరం మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తమకు విలన్ అని ఎమ్మార్పీఎస్ ఉత్తరాంధ్ర కోస్తా జిల్లాల ఇన్‌ఛార్జ్ ముమ్మిడివరపు చినసుబ్బారావు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వైరాల అప్పారావు అన్నారు. స్థానిక తిలక్ రోడ్డులోని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో వారు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు టీడీపీ,జనసేన - బీజేపీ కూటమి అభ్యర్థులను గెలుపించుకోవడమే తమ లక్ష్యమన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాసు అసెంబ్లీకి... మార్గాని భరత్ రామ్ను ఇంటికి పంపిస్తామన్నారు. ఎన్డీఏ కూటమికి తమ నాయకుడు మంద కృష్ణ మాదిగ మద్దతు ఇచ్చిన నేపథ్యంలో రాజమండ్రి సిటీ ఎమ్మెల్యేగా కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదిరెడ్డి శ్రీనివాస్, పార్లమెంట్ అభ్యర్థిగా పోటీలో ఉన్న దగ్గుబాటి పురంధేశ్వరితో పాటు కూటమి అభ్యర్థులందరి విజయం కోసం కృషి చేస్తామన్నారు. వైఎస్ జగన్ మోహన్రెడ్డి ఎంపీగా ఉన్న సమయంలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి అయిన తరువాత మడమ తిప్పి మాట మార్చేశాడని మండిపడ్డారు. జగన్ మాదిగలను మోసం చేశాడరని ధ్వజమెత్తారు. మోడీ వర్గీకరణకు అనుకూలంగా ఉన్నారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ జరిగితేనే తమ జాతికి మనుగడ ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా మాదిగలను మోసం చేసిందన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో కనీసం ఒక మాదిగ ఎమ్మెల్యే కానీ, మాదిగ ఎంపీ కానీ లేకపోవడం రాజ్యాంగ ద్రోహంగా భావిస్తున్నామన్నారు. మాదిగలు, మాదిగ ఉప కులాలకు న్యాయం జరగాలంటే ప్రభుత్వం మారాలని, అది కూటమికి అధికారంతోనే సాధ్యమన్నారు. జగన్ను కలుసుకునేందుకు కృష్ణ మాదిగ మూడు నెలలు వేచిచూసినా ఆ అవకాశం ఇవ్వని దుర్బుద్ధి జగన్ మోహన్‌రెడ్డిది అని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడి హయాంలో మాదిగలకు న్యాయం జరిగిందన్నారు. 30 ఏళ్ల క్రితమే మాదిగల అభ్యున్నతి కోసం చంద్రబాబు నాయుడు మంచి ఆలోచనలు చేశారని గుర్తు చేశారు. కాగా రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే కూటమి అభ్యర్థిగా పోటీలో నిలిచిన ఆదిరెడ్డి శ్రీనివాస్ ను గెలుపించుకోవడం కోసం కృషి చేస్తామన్నారు. నగరంలో ఉన్న మాదిగలు అందరూ ఆదిరెడ్డి శ్రీనివాస్ విజయం కోసం... వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న భరత్ రామ్ ఓటమి కోసం కృషి చేస్తామన్నారు. తమ నాయకుడు మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు రాజమండ్రి అసెంబ్లీ అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్, పార్లమెంట్ అభ్యర్థి దగ్గుబాటి పురంధేశ్వరిల గెలుపే ధ్యేయంగా పని చేస్తామన్నారు.

**కూటమితో ఎమ్మార్పీఎస్ జతకట్టడం శుభపరిణామం : ఆదిరెడ్డి శ్రీనివాస్**

ఎన్డీఏ కూటమికి మంద కృష్ణ మాదిగ మద్దతు ఇవ్వడం శుభపరిణామమని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వర్గీకరణపై కానీ, సంక్షేమ పథకాలు కానీ, ఎస్సీ కార్పొరేషన్ నిధులకు చట్ట బద్దత కానీ తదితర అంశాలపై ఎన్డీఏ కూటమి ప్రత్యేక శ్రద్ద తీసుకుంటుందన్నారు. జగన్ ఏలుబడిలో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటిమి అధికారంలోకి వచ్చిన తరువాత న్యాయం చేస్తుందని భరోసా ఇచ్చారు. కూటమి అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులను ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. మీడియా సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాజమండ్రి టౌన్ ఇన్ఛార్జ్ రాంప్రసాద్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి డాన్ సూరి మాదిగ, వైరాల రమేష్, రాచర్ల సుధాకర్, కొల్లి శ్రీను, రమేష్, పెద్దపూడి ఎల్లారావు, ఎర్ర ప్రతాప్, యజ్జల శ్రీను, తేజ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# రాజమండ్రిని మహా పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేస్తా

- కాశీలో మాదిరిగా గోదావరి ఘాట్లను కలిపి కొత్త లుక్ తీసుకొస్తా

- గోదావరి బండ్ ను హైదరాబాదు టాంక్ బండ్ కంటే అద్భుతంగా తీర్చిదిద్దుతా

- వార్డు పర్యటనలో ఎంపీ భరత్..

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజమండ్రి నగరానికి ఒక ప్రత్యేకత, విశిష్టత ఉందని..దానిని మరింత విస్తృత ప్రచారం వచ్చేలా అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని రాజమండ్రి ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ తెలిపారు. శుక్రవారం ఉదయం నగరంలోని 11వ వార్డు వీఎల్ పురం పెద్ద వీధి నుండి, 10వ వార్డు వీఎల్ పురం వినాయకుని గుడి వద్ద నుండి, 25వ వార్డు నేతాజీ స్కూల్ వద్ద నుండి 'గడప గడపకూ..' కార్యక్రమాలు ఎంపీ నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. ఆయా వార్డులలోని అన్ని వీధులలోనూ ప్రతి ఇంటికీ వెళ్ళి ప్రజలతో ముచ్చటించారు. ప్రభుత్వ పరంగా ఏమేమి సంక్షేమ పథకాలు అందుతున్నదీ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. జగనన్న అందజేసే సంక్షేమ పథకాల వల్లనే ఆర్థికంగా కుదుటపడ్డామని, కష్టాలు తీరి సంతోషంగా ఉన్నామని పలువురు లబ్ధిదారులు ఈ సందర్భంగా ఎంపీ భరత్ వద్ద ఆనందాన్ని వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలంటే మళ్ళా ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించాలని ఎంపీ భరత్ లబ్ధిదారులకు చెప్పారు. రాజమండ్రి నగరంలో ఎంపీగా తాను చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ అభివృద్ధికి బ్రేకులు పడకుండా మరింత వేగంగా పరుగులు పెట్టాలంటే తనని ఎమ్మెల్యేగా గెలిపించమని అభ్యర్థించారు. గత టీడీపీ హయాంలో ప్రజాప్రతినిధులు నగరాభివృద్ధి పై ఎటువంటి దృష్టి సారించలేదని, అలాగే ప్రజల సంక్షేమాన్ని కూడా పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో ప్రజల వద్దకు వచ్చి అవి చేస్తాం..ఇవి చేస్తామని అరచేతిలో వైకుంఠం చూపించి ఓట్లు వేయించుకుంటారని, గెలిచిన తరువాత ఎన్నుకున్న ప్రజలకు కనీసం కృతజ్ఞతలు చెప్పరని అన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని వారి వ్యాపారాలు అభివృద్ధి చేసుకోవడం తప్పిస్తే నగరానికి కానీ, ప్రజలకు కానీ ఒక్క అభివృద్ధి పనిచేయలేదని ఎంపీ భరత్ ధ్వజమెత్తారు. 2014లో టీడీపీ ఎంపీగా గెలిచిన మురళీమోహన్, 2019లో సిటీ టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచిన సోదరి ఆదిరెడ్డి భవానీ కానీ నగరాభివృద్ధికి ఒక్కటంటే ఒక్క పని చేయలేదన్నారు. ప్రజల సంక్షేమాన్ని కూడా పట్టించుకోలేదు అన్నారు. ఇప్పుడు సిటింగ్ ఎమ్మెల్యే భవానీ భర్త వాసు మళ్ళా ప్రజల వద్దకు వచ్చి నాపై బురద జల్లుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నాడే తప్పిస్తే.. తమ కుటుంబంలో మేయర్‌గా తల్లి, ఎమ్మెల్సీగా తండ్రి, ఎమ్మెల్యేగా సతీమణి 16 సంవత్సరాల పాటు పదవుల్లో ఉండి నగరానికి ఏమి చేశారో చెప్పుకోలేకపోతున్నాడని అన్నారు. ఏదైనా చేస్తే కదా చెప్పుకోవడానికి అన్నారు. నేను రాజమండ్రి ఎంపీగా ఎన్నో అభివృద్ధి పనులు చేసి నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దానని చెప్పారు. ప్రజలంతా అభినందిస్తున్నారని..ఇది చూసి కడుపుమంటతో టీడీపీ అభ్యర్థి వాసు నాపై నిరాధార ఆరోపణలు చేస్తున్నాడన్నారు. అభివృద్ధి పనుల్లో 25 శాతం కమీషన్ తీసుకున్నట్టు ప్రధాన ఆరోపణ చేసిన వాసుకు ఎన్నో సార్లు చాలెంజ్ చేశాను అన్నారు. అభివృద్ధి పనుల్లో 25 శాతం కాదు..ఒక్క శాతం తీసుకున్నట్టు నిరూపించినా రాజకీయాల నుంచి తప్పుకుంటానని, అంతే కాకుండా ఎవరికీ కనబడకుండా ఊరు విడిచి వెళ్ళిపోతానని



చెప్పా..అయినా స్పందన లేదన్నారు. ఇప్పటికీ అదే ఆరోపణ ఆదిరెడ్డి వాసు చేయడం చూస్తుంటే.. దొంగే దొంగ దొంగ అన్నట్టు ఉందని వ్యాఖ్యానించారు. కమీషన్లు తీసుకునే సంస్కృతి ఆదిరెడ్డి కుటుంబానికి ఉందని ఆరోపించారు. వారికిలానే కమీషన్లు ఏమైనా నేను తీసుకుంటున్నాననే అనుమానంతో ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు. ఆదిరెడ్డికి మాదిరి కమీషన్లు తీసుకునే కుటుంబం మాది కాదన్నారు. నీతి నిజాయితీగా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో రాజకీయాలలోకి వచ్చానని..తన తుది శ్వాస వరకూ ప్రజల మధ్యనే, ప్రజలతోనే ఉంటానని చెప్పారు. సిటీ ఎమ్మెల్యేగా ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపిస్తే రాజమండ్రి నగరంలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు మాటిచ్చారు.

# శాండ్... ల్యాండ్... వైన్... మైన్ అన్ని రంగాలను జగన్ దోచేశారు

- రాష్ట్రాన్ని కాపాడేది కేవలం కూటమి మాత్రమే
- అధికారంలో వచ్చిన తరువాత ఉచిత ఇసుక పాలసీ విధానం అమలు
- 38వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**
శాండ్... ల్యాండ్... వైన్... మైన్ ఇలా అన్ని రంగాల్లో ముఖ్యమంత్రి జగన్ తన కిలాడి తనాన్ని చూపించాడని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ, జనసేన,బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 38వ డివిజన్‌లో బీసీ సెల్ అధ్యక్షులు బుడ్డిగ రవి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడ్డిగ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో టీడీపీ నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు పర్యవేక్షణలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ తదితరులతో కలిసి డివిజన్‌లోని ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, కమలం గుర్తుపై ఓట్లు వేసి దగ్గుబాటి పురంధేశ్వరిని ఎంపీగా గెలుపించాలని ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. కాగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆదిరెడ్డి శ్రీనివాస్ సదరు డివిజన్‌లో ప్రజలను కలుసుకుని సమస్యలు తెలుసుకోవడంతో పాటు ఆ ప్రాంతంలో జరుగుతున్న నిర్మాణాల వద్దకు వెళ్లి కూలీలు, మేస్త్రులు, భవన యజమానులను కలుసుకుని ఇసుక గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ఇసుక మాఫియా చెలరేగిపోయిందని ఆరోపించారు. ఇసుక లేకపోవడం వల్ల భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ఆత్మహత్యల్ని ప్రభుత్వం ఎగతాళి చేసిందని, కాలంచెల్లి చనిపోయారని హేళనగా మాట్లాడడం దురదృష్టకరమన్నారు. కూలీలు పనులు లేక ఆత్మహత్యలు చేసుకుంటే కనీసం సాయం చేయడానికి కూడా ముందుకు రావడంలేదని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వానికి మానవత్వం లేదన్నారు.

ఇసుక కొరతతో జరిగిన ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని ధ్వజమెత్తారు. వర్షాలు కురవడం, నదులు ఉధృతంగా ప్రవహించడంతో ఇసుక తీయలేకపోతున్నామని జగన్ ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేసిందని మండిపడ్డారు. తెలంగాణ, తమిళనాడుతో పాటు ఇతర రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నా అక్కడ లభించిన ఇసుక ఏపీలో ఎందుకు లభించలేదని నిలదీశారు.

పక్క రాష్ట్రాలకు ఇసుక తరలించేసి కావాలనే వైసీపీ ప్రభుత్వం కృత్రిమ ఇసుక కొరత సృష్టించిందని మండిపడ్డారు. ఆయా ప్రాంతాల్లో లభించే ఇసుకను ప్రజలు తరలించుకునేందుకు ప్రభుత్వం బోడిపెత్తనం ఏంటని నిలదీశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏ ప్రభుత్వ అందించదని తక్కువ ధరకు ఇసుక ఇవ్వడం జరిగింది, అలాగే ఉచిత ఇసుక పాలసీని ప్రకటించిన ఘతన చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో టీడీపీ హయాంలోని పాత ఇసుక విధానాన్నే కొనసాగించడం జరుగుతుందన్నారు.

ఉచితంగా ఇసుకను తరలించేలా చర్యలు చేపడుతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో దేవిన సోమశేఖర్, చిట్టాబత్తిన గాంధీ, నిమిషకవి వెంకటేష్, రమణమూర్తి, వీరబాబు, ప్రసాద్, ఎస్‌కె భాను, భాస్కరమ్మ, చంటి, వరలక్ష్మి, అమ్మాజీ, సింహా గణేష్, వై సూర్యచంద్రరావు అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కళా నైపుణ్యానికి గీటు రాళ్ళు

## విశ్వ బ్రాహ్మణ సంఘీయులు

**- రౌతు సూర్యప్రకాశరావు అభిభాషణ**




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**
కళా నైపుణ్యానికి విశ్వ బ్రాహ్మణ సంఘీయులు గీటురాళు ళ్గా నిలుస్తారని రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (రుడా)చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు అభిభాషించారు. ఈ నెల 30న నగరంలో నిర్వహించనున్న విశ్వ బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం నిమిత్తం సన్నాహక సమావేశాన్ని శుక్రవారం స్థానిక కోటగుమ్మం డౌన్ లో శ్రీ గౌరీ విలాస్ విశ్వ బ్రాహ్మణ సత్రంలో నిర్వహించారు. ఈ సమావేశంలో రౌతు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారుజాతి అభివృద్ధి కోసం ఈ నెల 30న జరిగే ఆత్మీయ సమావేశానికి విశ్వ బ్రాహ్మణ సంఘీయులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. మన బలం చూపించి అడగాల్సిన తరుణం వచ్చిందని చెప్పారు. ఒక్క ఇటుక వేస్తేనే ఇల్లు నిర్మాణం కాదని అందరూ తలా ఒక ఇటుక వేస్తేనే అభివృద్ధి సాధిస్తామని చెప్పారు. చరిత్రలో విశ్వ బ్రాహ్మణుల కు ఒక పేజీ ఉందని గుర్తు చేశారు.

వారి ఆరాధ్య దైవం వీర బ్రహ్మేంద్ర స్వామి కి ఎంతో విశిష్టత ఉందని అన్నారు. శిల్ప కళలో విశేష ప్రావీణ్యం ఉన్న విశ్వ బ్రాహ్మణులు సాక్షాత్తు ఆ సృష్టికర్త బ్రహ్మ వారసులుగా ఇతిహాసాలు చెబుతున్నాయని అన్నారు. ఒక శిలను శుభాశీస్సులు అందించే దివ్య దైవ రూపంగా తీర్చి దిద్దే ఆధ్యాత్మిక నైపుణ్యం విశ్వ బ్రాహ్మణు లకు దేవుడు ఇచ్చిన వరంగా రౌతు అభిప్రాయ పడ్డారు.

ఈ సన్నాహక సమావేశానికి రాజమండ్రి అర్బన్ విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు లక్కోజు వీరభద్ర రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నగర వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడపా శ్రీ హరి,విశ్వ బ్రాహ్మణ సంఘ కార్యదర్శి అములోజు శివప్రసాద్,అనుపోజు వెంకటరమణ, ముసి నాద సాగర్, కొమ్మోజు రాధాకృష్ణ, కొమ్మోజు దుర్గా రావు,రత్నం గోపి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణే లక్ష్యం ,జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ,



**ఏలేశ్వరం ఏప్రిల్ 26,విశ్వం వాయిస్ న్యూస్,,**
ఏలేశ్వరం , ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా పనిచేస్తున్నామని కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఆయన స్థానిక సిఐ, ఎస్సై లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ పూర్తి స్థాయి శాంతి భద్రతల నడుమ రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా క్షేత్ర స్థాయి తనిఖీలు, పర్యటనల ద్వారా స్థానిక పోలీసు అధికారులు మరియు సిబ్బందిని సమాయత్తం చేస్తున్నామని అన్నారు. దీనిలో భాగంగా ఈ రోజు ఏలేశ్వరం పోలీసు స్టేషన్ పరిధి లింగంపర్తి , తిరుమాలి, పెద్దనాపల్లి గ్రామాలలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా పరిశీలించి పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా స్థానిక పోలీసు అధికారులు తీసుకోవాల్సిన చర్యలను సమీక్షించడం జరిగిందని అన్నారు. ఎస్పీ వెంట ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శేఖర్ బాబు, ఏలేశ్వరం ఎస్సై సతీష్ ఉన్నారు.

# ఉమ్మడి వెంకట్రావుకు పలువురు అభినందనలు



**ఏలేశ్వరం, ఏప్రిల్ 26, విశ్వం వాయిస్ న్యూస్,,**
ఏలేశ్వరం: కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోబడిన ఉమ్మడి వెంకట్రావు ను గురువారం పలువురు అభినందించారు. నూతనంగా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోబడిన ఉమ్మడి వెంకట్రావు ప్రముఖ నేత్ర వైద్యులు అనుసూరి నాగేశ్వరరావు, ఆర్యవైశ్య వాసవి క్లబ్ సభ్యులు కాపుగంటి మోహన్ ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల రూరల్ అధ్యక్షులు కూరాకుల రాజా, టౌన్ ప్రధాన కార్యదర్శి గొల్లపూడి గణేష్, రూరల్ ప్రధాన కార్యదర్శి బండారు సూరిబాబు, సీనియర్ నాయకులు గొల్లపూడి సత్యనారాయణ, యో మోర్చా కార్యవర్గ సభ్యులు బాలిపల్లి చక్రి, పత్తిపాడు వెంకటేశ్వరరావు,ఆలేటి నాగేశ్వరరావు,ఎర్రమిల్లి గంగారావు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఎం రాజు ఆధ్వర్యంలో పిహెచ్ సిలోసమ్మర్ మెడికల్ క్యాంప్

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్**
తూర్పుగోదావరి జిల్లా సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఎన్ రాజు ఎంఓ ఆధ్వర్యంలో సమ్మర్ మెడికల్ క్యాంపును నిర్వహించారు. రోజు రోజుకి ఎండ తీవ్రత విపరీతంగా పెరుగుతుండటం తో ప్రజలకు కొన్ని సలహాలు సూచనలు తెలియజేశారు. చిన్నపిల్లలు గర్భిణీ స్త్రీలు వృద్ధులు దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారు అనవసరంగా బయటకు రావద్దని ఒకవేళ వస్తే తగిన జాగ్రత్తలు తీసుకుని తలకి టోపీ గాని , రుమాలు గాని, చుట్టుకుని బయటకు రావాలని, ద్రవపదార్థములు ఎక్కువగా తీసుకుంటూ మంచినీళ్లు ఎక్కువ త్రాగుతూ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు వినియోగించాలని కోరారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి అవసరమైన మందులు ఇచ్చి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. డాక్టర్ ఎన్ రాజు ప్రతిరోజు ఆయా ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తూ ప్రజలకు సూచనలు ఇస్తూ వారిని చైతన్య పరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.



# సంక్షేమ సారథులకు మళ్లీ పట్టం కడదాం

- మండల జేసీఎస్ కన్వీనర్ గీసాల శ్రీనివాసరావు



**కాకినాడ రూరల్ విశ్వంవాయిస్ న్యూస్:** సంక్షేమ సారథులు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబుని మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలనివైసీపీ సీనియర్ నాయకుడు, మండల జెసిఎస్ కన్వీనర్ గీసాల శ్రీనివాసరావు అన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కురసాల కన్నబాబు, ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ గెలుపు కోసం శుక్రవారం మండలంలోని గంగనాపల్లిలో వైఎస్సార్సీపీ మండల నాయకులు ప్రచారాన్ని చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి కన్నబాబు, సునీల్ ను గెలిపించాలని అభ్యర్థించారు.ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గీసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, సంక్షేమ పాలన కోసం మళ్లీ జగనన్నకు అండగా నిలవాలని కోరారు. 2019లో అధికారం చేపట్టినప్పటి నుంచి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పాలన సాగించారన్నారు. నవరత్నాల ద్వారా కులాలకు, మతాలకు, రాజకీయాలకు తావులేకుండా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికీ లబ్ధి చేకూర్చారన్నారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్లను ఏర్పాటు చేసి గ్రామాల ముంగిటకే సౌకర్యాలను తీసుకు వచ్చారన్నారు. ఆర్ బీకే వ్యవస్థ, గ్రామ సచివాలయ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పారు. సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికీ మేలు చేకూర్చారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలతో పాటుగా అగ్రవర్ణాలలోని పేదలు బాగు పడాలన్నా 2024 సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ జగనన్నను సీఎంగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నాడు-నేడు పథకం ద్వారా విద్యా వ్యవస్థ రూపురేఖలను మార్చారన్నారు. గ్రామాల ముంగిటకు కార్పొరేట్ వైద్య సేవలను తీసుకు వచ్చి పేదల ఆరోగ్యానికి పెద్ద పీట వేశారన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు తెల్లవారక ముందే తలుపు తట్టి పింఛను అందిస్తున్నారన్నారు. జగనన్నను ప్రజలు దీవించి మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ 2 వాసంశెట్టి సత్యవేణి, వార్డు నెంబర్లు అర్జున్, యాదాల రమేష్, సన్నపు శ్రీను, చవ్వాకుల సుధీర్, జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ వార్డు మెంబర్ అర్జున్, రాజు, వీరబాబు, గ్రామ కన్వీనర్ సత్యనారాయణ, వైసీపీ నాయకులు కేతా శ్రీను, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పిల్లి సూర్య ప్రకాష్ సతీమణి దివ్య ఎన్నికల ప్రచారం



**విశ్వం వాయిస్ న్యూస్**

రామచంద్రపురం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ గెలుపే లక్ష్యంగా సతీమణి దివ్య ఆధ్వర్యంలో కార్యకర్తలు,వైసీపీ నాయకులు, అభిమానులుతో కలసి విస్తృతంగా రామచంద్రపురం పట్టణం 4,6 వ వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్య మాట్లాడుతూ జరగబోయే ఎన్నికలలో సూర్యప్రకాష్ ని ఎమ్మెల్యే గా గెలిపించాలని ఓట్లు అభ్యశించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఛైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి శ్రీధర్ మరియు వైస్ చైర్మన్లు, కౌన్సిల్లర్లు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

# వైసీపీ పాలనకు చమరగీతం పాడండి : ఆనందరావు

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**



అమలాపురం రూరల్, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ పాలన సాగించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చమరగీతం పాడండని అమలాపురం మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని ఇమ్మిడివరప్పాడు రోల్లపాలెం గ్రామంలో విస్తృతంగా తొమ్మిదో వార్డు 22వ వార్డు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన మద్యపాన నిషేధం, జాబ్ క్యాలెండర్, సిపిఎస్ రద్దు, ప్రత్యేక హెూదాలు, పోలవరం ప్రాజెక్టు వంటి హామీల అమలులో వైఫల్యం చెందిందన్నారు. అనంతరం ఆనందరావు సమక్షంలో పలువురు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి మెట్ల రమణబాబు. అల్లాడి సోంబాబు. చిక్కాల గణేష్. తిక్కిరెడ్డి నేతాజీ. అధికారి వెంకటలక్ష్మి,, అధికారి బాబ్జి,బొర్రా ఈశ్వరరావు, పెచ్చేటి చంద్రమౌళి, పెట్టేటి విజయలక్ష్మి, మట్ట మహాలక్ష్మి ప్రభాకర్, కంచిపల్లి అబ్బులు,టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు శనగ. మల్లేశ్వరరావు, మంద గద్దయ్య, యలగన శ్రీనివాసరావు , మంద దుర్గారావు కార్యదర్శి, కుక్కల చందర్రావు , సోరపల్లి రామలింగేశ్వరరావు ,కోమనపల్లి ఎకోబు దాసరి నాగరాజు, పలివెల రవి రోల్లపాలెం : మట్ట వైదేహి సాయి రామారావు, తిరుమనంద మురళి, దానం సురేష్, రంకిరెడ్డి బుజ్జి, మట్టనాగు, కొమ్మల రెడ్డి నాయుడు, మట్ట దొరబాబు, రంకిరెడ్డి తాతాజీ, బాలాజీ, కురసాల త్రినాథ్, మరిశెట్టి సత్యదేవ్, పిల్ల లక్ష్మణరావు టిడిపి జనసేన ,బిజెపి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మాదిగలకు సముచిత స్థానాన్ని ఇచ్చింది మన ప్రియతమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి

వైసిపి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిమద్దాల కొండలరావు

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**

దళితులకు సముచిత స్థానాన్ని కల్పించింది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని వైసిపి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మద్దాలకొండలరావు తెలియజేశారు. పురుషోత్తపట్నంలో మాదిగ సోదరులను కలిసి వారిని చైతన్య పరుస్తూ గత 75 సంవత్సరాల నుండి జాతి కోసం పోరాడుతున్న నాయకులు ఫలాలు గాని గౌరవం గాని నేటి వరకు పొందలేకపోయారు. గత ప్రభుత్వంలో తూర్పుగోదావరి జిల్లాలో మాదిగలకు ఏమాత్రం గౌరవం దక్కలేదు. ఎం ఆర్ పి ఎస్ నాయకులు మంద కృష్ణ మాదిగ గత ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన నియోజకవర్గంలో ఎమ్మెల్యే గాని ఎమ్మెల్సీ గాని ఇచ్చిన దాఖలాలు లేవు. మన ప్రియతమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తరువాత మాట తప్పను మడమ తిప్పను మాదిగలకు ప్రాధాన్యత ఇస్తాను అని చెప్పిన మాటను నెరవేరుస్తూ మన మాదిగ జాతి ముద్దుబిడ్డ తానేటి వనితమ్మకు అత్యధికమైన హెూం మినిష్టర్ స్థాయి ఇచ్చి మాదిగ జాతిని గౌరవించిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో ఎన్నడూ లేని విధంగా మాదిగలను చైతన్యపరచి మాదిగ జాతి ముద్దుబిడ్డ బొమ్మ ఇశ్రాయేలీయులను ఎమ్మెల్సీ స్థానంలో ఉంచారంటే జగన్మోహన్ రెడ్డి మాదిగలకు ఎంత గౌరవం ఇచ్చారో తెలుస్తుంది అన్నారు. దళితుల్లో చాలామంది పింఛన్ తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్నప్పుడు ఇంటి దగ్గరకే పింఛను ఇచ్చేటట్లు చేసిన గొప్ప వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని దాని అమలు పరుస్తున్నది జక్కంపూడి రాజా అని అన్నారు. ప్రతి మాదిగ సోదరులు ఈ విషయాన్ని గుర్తించి మరొక్కసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసే



విధంగా తమ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి ఎమ్మెల్యే అభ్యర్థి జక్కంపూడి రాజాను, ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాసరావును గెలిపించాలని మా మాదిగ సోదరులను కోరుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో చినకొండెపూడి సర్పంచ్ సిహెచ్ శ్రీనివాస్ పాల్, వైసిపి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మద్దాల కొండలరావు, మనెల్లి వెంకట్రావు, బచ్చు మురార్జి, చిడిపి దావీదు, పి సుందర్రావు, ఎం వీర్రాజు, దున్న సుదేశ రావు, భాగ్యరాజా, చంద్ర పాల్గొన్నారు.

# జనసేన, టీడీపీ, బీజేపీ కూటమిదే విజయం

- ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లాలో జనసేన, టీడీపీ, బీజేపీ కూటమిదే విజయమని, కూటమి అభ్యర్థులు క్లీన్ స్వీప్ చేయనున్నారని ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ చెప్పారు. శుక్రవారం కాకినాడ రూరల్ గైగోలపాడు గ్రామంలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఆయన ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కాకినాడ రూరల్ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ ని కాకినాడ పార్లమెంట్ కూటమి అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా జానీ మాస్టర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆలోచన విధానం నచ్చే జనసేన పార్టీకి సేవలందిస్తున్నానని, భావితరాల భవిష్యత్తు కోసం ఆయన నిరంతరం పాటుపడే వ్యక్తి అని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని, ప్రజలంతా గ్లాసు గుర్తుకు ఓటు వేసి, ఆంధ్ర రాష్ట్రంలో కుంటుపడిన అభివృద్ధి, సంక్షేమాన్ని మరలా పట్టాలెక్కాలంటే చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఆలోచన విధానం తోడవాలని ఆకాంక్షించారు. కాకినాడ రూరల్ కి సంబంధించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బలపరిచిన కూటమి అభ్యర్థులు ఎమ్మెల్యేగా పంతం నానాజీకి, ఎంపీ అభ్యర్థి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ కి గాజు గ్లాస్ కు ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు. కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే, కాకినాడ రూరల్



జనసేన పరిశీలకులు టీవీ రామారావు మాట్లాడుతూ వైసీపీ పార్టీకి ఇవే చివరి రోజులని, ఎంతోమంది దళితులపై దాడులు చేసి హింసించారన్నారు. దళితులు ఎవరు వైసిపి పార్టీకి ఓటు వేయడానికి సిద్ధంగా లేరన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కోకో ఆర్డినేటర్ కటకంశెట్టి బాబి, జనసేన టిడిపి బిజెపి నాయకులు తాటికాయలు వీరబాబు, మేడిశెట్టి శివ, వై సుకుమార్, రాయుడు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా...

ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు...

**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:-** సువర్ణ వర్తక సంఘం, స్వర్ణకార సంఘం, కామాక్షి సిల్వర్ వర్కర్స్ యూనియన్ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. శుక్రవారం స్థానిక సూర్య కళ్యాణ మండపంలో సువర్ణ వర్తక సంఘం ,స్వర్ణకార సంఘం, కామాక్షి సిల్వర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. సభకు సంకా బాబ్జి అధ్యక్షత వహించారు. వర్తకులు ,కార్మికుల సంక్షేమానికి పాటుపడుతున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి కి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. సువర్ణ సిల్వర్ కార్మికులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు .వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అధికారుల నుండి ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తాను అండగా ఉంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్ సంఘం అధ్యక్షులు వేగుళ్ల పట్టాభి రామయ్య చౌదరి, రెడ్డి రాజబాబు జిన్నూరు సాయిబాబా, జొన్నల వెంకటేశ్వరరావు, జొన్నల భాస్కరరావు ,నరిగిరి కృష్ణ ,లంగోజు కృష్ణమోహన్,అడపా వాసు, మట్టా వెంకటేష్, సంక ప్రకాష్, రౌతు బంగారు రాజు జొన్నలపార్థు, జొన్నల శ్రీనివాస్ తదితరులు వేదికను అలంకరించారు.




దాదాపు 800 మంది హాజరు కావడం విశేషం. పాల్గొన్న వారంతా తోట త్రిమూర్తులు విజయానికి సంపూర్ణ సహకారం అందిస్తామనీ హామీ ఇచ్చారు.

# మేనిఫెస్టోలో పెట్టుకొన్న అన్ని పథకాలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్..

ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు..

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మేనిఫెస్టోలో పెట్టుకొన్న అన్ని పథకాలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనాన్ని ఎమ్మెల్సీ, మండపేట నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికలకు నామినేషన్ వేసిన అనంతరం మండపేట నియోజకవర్గంలో ఈశాన్య గ్రామాలైన వి.సావరం, నదురుబాద గ్రామాలతో పాటు వెదురుపాకఎన్నికల ప్రచారానికి తోట స్వీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ద్దేశించి మాట్లాడుతూ మేనిఫెస్టోలో పెట్టుకొన్న అన్ని పథకాలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనన్నారు. ప్రతి పేద కుటుంబానికి సంక్షేమాన్ని అందించి, ఆ కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేశారన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా ప్రజలను మోసగించారన్నారు. మళ్లీ ఇప్పుడు సూపర్ సిక్స్ పేరుతో వాగ్దానాలు ఇచ్చి ప్రజల్ని మరో సారి దారుణంగా మోసగించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కూటమి వాగ్దానాలను ప్రజలు ఎవరు నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు . ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదన్నారు.వేగుళ్ళ డబ్బుని నమ్ముకుని రాజకీయాలు చేస్తారన్నారు. తాను ప్రజాసేవకుడిగా ప్రజల్ని నమ్ముకుని ముందుకు సాగుతానన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా, రాపాక వరప్రసాద్ ను ఎంపీగా గెలిపించాలని తోట విజ్ఞప్తి చేశారు. తొలుతగా ఎమ్మెల్సీ తోట వి.సావరంలో



పలు దేవాలయాల్లో పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. అడుగడుగునా తోటకు ఘన స్వాగతం పలికారు. మూడు గ్రామాల్లోనూ ప్రచారాన్ని హెూరెత్తించారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ నౌడు వెంకటరమణ, జడ్పిటిసి నల్లమిల్లి మంగతాయారు వెంకట రెడ్డి, ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు , పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు పారదర్శకంగా ఉండాలి:

ఎంపిడిఓ కృష్ణ మోహన్



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**

శుక్రవారం ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మండలంలోని ఎంట్రికోన , దేవగుప్తాం , గుండెపూడి, ఎస్.పల్లిపాలెం, డి రావులపాలెం లలో విస్తృతంగా పర్యటించి ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులు తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులు పారదర్శకంగా ఉండాలని, మస్తర్ లో ఉన్న హాజరు, ఫీల్డ్ లో పనిలో ఉన్న కూలీల సంఖ్య లో తేడాలు కనుగొంటే ఫీల్డ్ అసిస్టెంట్లు పై చర్యాలుంటాయని హెచ్చరించారు. ఆయా గ్రామాల్లో సచివాలయం లు లో ఎన్నికల కోడ్ అమలు తీరు, త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం, సిబ్బంది హాజరు, పన్నుల వసూలు పై సమీక్ష జరిపారు , వాహనాలు తనిఖీ చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉద్యోగులు చిత్త శుద్ధితో పని చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, కార్యదర్శులు పిల్లి శ్రీనివాస్, రామచంద్ర మూర్తి, మృదుల , జ్యోతి, మల్లాయమ్మ సచివాలయం , పంచాయతీ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.


# కొత్తూరు ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కొంతంగికొత్తూరు పంచాయతీ శివారు కొత్తూరు గ్రామం బాలరాజు చెరువులో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కూలీలకు స్థానిక జనసేన పార్టీ నాయకుడు గొర్లి నాగేశ్వరరావు శుక్రవారం ఉదయం మజ్జిగను పంపిణీ చేశారు. చెరువులో ఈ రోజు 50 మంది కూలీలు ఉపాధి పని చేస్తున్నారు. వీరు అందరి దాహార్తిని తీర్చేందుకు ప్రతీ ఒక్కరికీ మజ్జిగ పొట్లాలను నాగేశ్వరరావు పంపిణీ చేశారు. ఈ చెరువులో ఈ వేసవి కాలం అంతా ఉపాధి పని ఉంటుందని, చెరువులో రోజువారీ ఎంత మంది కూలీలు పనిచేస్తే అంత మందికీ కూడా నెల రోజుల పాటు ఈ ఉచిత మంజ్జిగ పంపిణీని కొనసాగిస్తామని కొత్తూరు జనసేన నాయకులు గొర్లి నాగేశ్వరరావు స్థానిక మీడియాకు తెలిపారు. ఈయన వెంట కర్రి మణిబాబు. జీలకర్ర గంగాధర్, ఎద్దు వీరబాబు, కొటార్ గోవిందు, రాయి రామకృష్ణ, ఉమ్మడి శీను, రాయపేట వీరబాబు, తోకల కిరణ్, జీలకర్ర రమణబాబు, గొర్రెల అర్జున, తేటకాయల అప్పారావు ఉన్నారు.

# రమణ కుటుంబాన్ని వెలివేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



**విశ్వం వాయిస్ న్యూస్:** రామచంద్రపురం నియోజకవర్గం కుందూరు గ్రామంలో ఇళ్ళ రమణ కుటుంబాన్ని వెలి వేసిన వారు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు కె.గంగవరం మండల తహసిల్దార్ వారికి వినతిపత్రం అందించారు. ఉమ్మడి జిల్లా ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా నాయకులు వి. భీమ శంకరం పీ డీ ఏస్ యూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నాయకుడు బి.సిద్ధూ మాట్లాడుతూ కె గంగవరం మండలం కుందూరు రైల్వే కాలనీలో కూలి పనులు చేస్తూ బతుకుతున్న ఇళ్ళ రమణ కుటుంబాన్ని అదే సామాజిక వర్గానికి చెందిన కుల పెద్దలు సంఘం నుండి వెలి వేశారని అన్నారు. కుందూరు రైల్వే కాలనీలో శెట్టిబలిజ కులస్తులు అందరూ కలిపి చందాలు వేసుకుని రామాలయం నిర్మించుకుంటున్నారని. ఇళ్ళ రమణ,తన భార్య రామాలయ నిర్మాణానికి శ్రమదానం చేసి,పాతిక వందల రూపాయలు చందాగా విరాళం ఇచ్చారని.శెట్టిబలిజ సంఘానికి పెద్దగా ఉన్న కాదా సత్యనారాయణతో పెంకె వెంకటేశ్వరరావు, వనసాల రమణ ఈఇద్దరు కలిపి ఇళ్ళ రమణన్ని రామాలయం నిర్మాణ పనులుకు రాకుండా,గుడి దగ్గరికి రాకుండా చేయాలని చెప్పారని,శెట్టిబలిజ సంఘానికి పెద్ద అయినా కాదా సత్యనారాయణ ఇళ్ళ రమణతో మాట్లాడుతూ మీరు రామాలయం దగ్గరకు రాకూడదని,రామాలయం నిర్మాణ పనులకు రాకూడదని మీ కుటుంబాన్ని వెలి వేశామని చెప్పారని అన్నారు.ఈ సాంఘిక బహిష్కరణ సంఘటన జరిగి నెల రోజులు కావస్తున్నా జిల్లా అధికారులు,పోలీసు అధికారులు స్పందించలేదని అన్నారు. ఇళ్ళ రమణ కుటుంబాన్ని కక్షపూరితంగా,రాజకీయ కుట్రతో సాంఘిక బహిష్కరణ చేయడం దుర్మార్గమని అన్నారు. సభ్య సమాజం తల దించుకునే విధంగా సాంఘిక బహిష్కరణలు చేయడం సరి అయింది కాదని అన్నారు.జిల్లా పోలీసు అధికారులకు, ఉన్నతాధికారులకి ఫిర్యాదు చేసి నెలరోజుల కావస్తున్న కనీసం స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.సాంఘిక బహిష్కరణ చేసిన శెట్టిబలిజ సంఘ పెద్ద కాదా సత్యనారాయణ,పెంకె వెంకటేశ్వరరావు,వనసాల రమణ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇళ్ళ రమణ కుటుంబానికి రక్షణ కల్పించాలని,ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి నిందితులనుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఇళ్ళ రమణ,నాగరాజు, కుమార్,స్వామి,శ్రీను తదిరులు పాల్గొన్నారు.

## పెద్దనాపల్లిలో సునీల్, వరుపుల సుబ్బారావులకి మద్దతుగా గొల్లపల్లి కాశీ విశ్వనాథ్ ప్రచారం



**ఏలేశ్వరం ,ఏప్రిల్ 26, విశ్వం వాయిస్ న్యూస్,,**

కాకినాడ జిల్లా ప్రతిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు,ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ తరుపున ఆ గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,ఏఏబి చైర్మన్ గొల్లపల్లి కాశీ విశ్వనాథ్ తన అనుచరులతో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాల పంపిణీ చేస్తూ సీఎం జగన్మోహన్రెడ్డి చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతున్నారు. అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలంటే మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్రెడ్డిని ఆదరించాలని, రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ప్రతిపాడు ఎమ్మెల్యేగా వరుపుల సుబ్బారావుని,కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్ ని గెలిపించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉప సర్పంచ్ గొల్లపల్లి సురేష్,యువ నాయకుడు వేగి వీర ప్రభాకర్,మాజీ సర్పంచ్ కర్రి పోల రామాంజనేయులు,కోడెల నాగేశ్వరావు తదితరులు ఉన్నారు

## నియోజక వర్గాలకే మంత్రులు పరిమితం




**ఏప్రిల్ 26, విశ్వం వాయిస్ న్యూస్,,**

సార్వత్రిక ఎన్నికల్లో విజయం కోసం వైసిపి అభ్యర్థులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గాల్లో ఎవరికి వారే సొంతంగా ప్రచారాన్ని నిర్వహించుకుంటున్నారు. రాష్ట్ర మంత్రులుగా ఉన్నవారూ పక్క నియోజకవర్గ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారానికి రావడం లేదు. పలు నియోజకవర్గాల్లో సీనియర్ మంత్రులూ గట్టి పోటీని ఎదుర్కొంటున్నారు. దీంతో మంత్రులు జిల్లాల పరిధిలోని ఇతర అభ్యర్థులకు మద్దతు గా ప్రచారం చేయడానికి సమయం కేటాయించడం లేదు.


ఉమ్మడి గుంటూరు జిల్లాలో ముగ్గురు మంత్రులుండగా ఎవరికి వారు తాము పోటీ చేస్తున్న నియోజకవర్గాలకి పరిమితమవుతున్నారు. ఇప్పటికే పలువురు మంత్రులు 2019లో తాము గెలుపొందిన నియోజకవర్గాల నుంచి ఇతర నియోజకవర్గాలకు వెళ్లడం వల్ల వారు అక్కడ తమకు అనుకూల వాతావరణం పెంచుకోవడానికి గట్టి ప్రయత్నం చేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మంత్రి విడదల రజని చిలకలూరిపేట నుంచి గుంటూరు పశ్చిమలో పోటీ చేస్తున్నారు. మంత్రి మేరుగ నాగార్జున వేమూరు నుంచి ప్రకాశం జిల్లా సంతనూతలపాడులో పోటీ చేస్తున్నారు. మంత్రి జోగి రమేష్ పెడన నుంచి పెనమలూరుకు, ఆదిమూలపు సురేష్ యర్రగొండపాలెం నుంచి కొండపికి మారారు. తానేటి వనిత కొవ్వూరు నుంచి గోపాలపురంలో పోటీలో ఉన్నారు. సీనియర్ మంత్రులు బొత్స సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ధర్మాన ప్రసాదరావు తమ జిల్లా నుంచి ఇతర జిల్లాకు రాలేని పరిస్థితి నెలకొంది. జిల్లాల్లో ఇంఛార్జి మంత్రులుగా ఉన్నవారు సైతం ఎన్నికల నిర్వహణ, ప్రచారంపై అయా జిల్లాల్లో పర్యటించడంలేదు. ప్రతిపక్షాలపై తీవ్రంగా విమర్శలు చేసే మంత్రి అంబటి రాంబాబు సత్తెనపల్లి నియోజకవర్గం దాటి రాలేక పోతున్నారు.

వైసిపి తరుపున సిఎం జగన్ మోహన్రెడ్డి మినహా ఇప్పటి వరకూ స్టార్ కాంపైనర్లు ఎవ్వరూ రంగంలోకి దిగలేదు. ఆయన తొలి విడత చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర ముగిసి రెండో విడత ఎన్నికల ప్రచారానికి ఈనెల 28 నుంచి సిద్ధం అవుతున్నారు. వైసిపి కీలక నేతలు విజయసాయిరెడ్డి నెల్లూరు నుంచి పోటీ చేస్తుండటం వల్ల ఆయన కూడా రాష్ట్ర వ్యాప్త ప్రచారంలో పాల్గొనడం లేదు. సజ్జల రామకష్ణారెడ్డి కష్ణా జిల్లాలో ఒక్కరోజు ప్రచారంలో పాల్గొన్నారు. ప్రస్తుతం ప్రాంతీయ సమన్వయ కర్తలు జిల్లాల్లో అడపాదడపా పర్యటిస్తున్నారు. నామినేషన్ దాఖలు సమయంలోనూ అభ్యర్థులు ఎక్కువగా ఎంపి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులు, అందుబాటులో ఉన్న ఎమ్మెల్సీలతో కలసి తమ క్రతువును పూర్తి చేశారు. గతంలో జిల్లా మంత్రులు, ఇంఛార్జి మంత్రులు జిల్లాల్లోని ఇతర నియోజకవర్గాల్లో ప్రచారం చేసి అభ్యర్థులకు చేదోడు వాదోడుగా నిలిచే వారని, ఇప్పుడు ఈ పరిస్థితులు లేవని పలువురు అభ్యర్థులు వాపోతున్నారు. పార్టీ పరంగా కూడా అభ్యర్థుల ప్రచార వ్యవహారం కేవలం 'ఐ ప్యాక్' బృందాలు తప్ప పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి తగిన మద్దతు కొరవడిందని అంటున్నారు.

## నేడు పాలీసెట్ పరీక్ష

**26, విశ్వం వాయిస్ న్యూస్,,**

పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాలకు నేడు నిర్వహిస్తున్న పాలీసెట్కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గుంటూరు నగరంలో 11, తెనాలి పట్టణంలో మూడు కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తున్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకూ పరీక్ష నిర్వహి స్తారు. గుంటూరు నగరంలో 4628 మంది, తెనాలిలో 772 మంది మొత్తం 5400 మంది పరీక్షకు హాజరవుతున్నారు.




గుంటూరులో గుజ్జనగుండ్ల ప్రభుత్వ మహిళా కళాశాలలో ఎ-బ్లాక్, బి-బ్లాక్, టిజెపిఎస్ కాలేజి, హిందూ కాలేజి, ఏసీ కాలేజి, ప్రభుత్వ మహిళా ఒకేషనల్ కాలేజి, బిహెచ్ డిగ్రీ కాలేజి, బిహెచ్ జూనియర్ కాలేజి, మాజేటి గురవయ్య జూనియర్ కాలేజి, పలకలూరు విజ్ఞాన్ డిగ్రీ కాలేజి, ఏసీ కాలేజీలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. తెనాలి పట్టణంలో కొత్తపేటలోని ఎస్ఆర్ఎస్ఎం బార్సు హైస్కూల్, ఎస్డిఐఎం గరల్స్ హైస్కూ ల్, చినరావూరు పార్క్ వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జూనియర్ కాలేజి సెంటర్లలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరీక్షల కోసం ఏర్పాట్లు పూర్తి చేశామని, విద్యార్థులు సకాల ంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని పాలీసెట్ జిల్లా కో-ఆర్డినేటర్, ఎంబిటిఎస్ పాలిటెక్నిక్ కాలేజి ప్రిన్సిపాల్ టి.శేఖర్ సూచించారు.

# ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే మోడీకి గడ్డు కాలమే

### ఈసారి మతం కార్డు పనిచేయదు - ఇసి పనితీరు బాగోలేదు

### 'డెక్కన్ హెరాల్డ్' ఇంటర్వ్యూలో సిపిఐ (ఎం) ప్రధాన కార్యదర్శి ఏచూరి



**ఏప్రిల్ 26, విశ్వం వాయిస్ న్యూస్,,** సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగితే నరేంద్ర మోడీ ప్రభుత్వం గడ్డు పరిస్థితిని ఎదుర్కోక తప్పదని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అభిప్రాయపడ్డారు. ఎన్డీఏ కూటమి 400కు పైగా స్థానాలు గెలుచుకుంటుందంటూ జరుగుతున్న ప్రచారాన్ని మరచిపోవాల్సిందేనని ఆయన అన్నారు.. తొలి దశ ఎన్నికల పోలింగ్ సరళిని గమనిస్తే గతంలో ఉన్న స్థానాలను నిలుపుకోవడం కూడా ఆ పార్టీకి కష్టమే. ప్రధాని నరేంద్ర మోడీకి పరిస్థితి అర్థమైంది. అందుకే తన ప్రచార పంథాను మత విద్వేషాలవైపు మళ్లించారని ఆయన అన్నారు. ఇటీవల 'డెక్కన్ హెరాల్డ్' పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఏచూరి పలు అంశాలను ప్రస్తావించారు. అవి ఆయన మాటల్లోనే

#### ఇసిలో నిష్పాక్షికత ఏది?

ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో ఎన్నికల కమిషన్ చేయాల్సినంత పని చేయడం లేదు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలను మీరు చూస్తున్నారు. ఆ విషయంలో కూడా ఇసి నిష్పాక్షికంగా వ్యవహరించడం లేదు. సాక్షాత్తూ ప్రధానమంత్రి, ఇతర బిజెపి నేతలు ఉల్లంఘనలకు పాల్పడుతుంటే ఇసి పట్టించుకోవడం లేదు. అలాంటప్పుడు స్వేచ్ఛకు, నిష్పాక్షికతకు చోటెక్కడిది? ఓట్లను దండుకోవడానికి భావోద్వేగాలను రెచ్చగొడుతుంటే మీరు అనుమతిస్తున్నారు. ఏదో మాట్లాడారని ప్రతిపక్ష నేతను రెండు రోజుల పాటు ప్రచారం చేయకుండా నిషేధిస్తున్నారు. అదే అధికార పార్టీ సభ్యుడు అంతకంటే దారుణంగా మాట్లాడుతుంటే ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

#### అనుకూల పవనాలేవీ లేవు

తొలి దశ పోలింగ్ తర్వాత ప్రధాని మోడీలో నిరాశా నిస్పృహలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. ఎందుకంటే వారు గతంలో గెలుచుకున్న స్థానాలను సైతం కోల్పోతున్నారు. ఓటింగ్ శాతం తగ్గడం ఎప్పుడూ అధికార పార్టీకి మంచి ఫలితాలు ఇవ్వదు. ఇక రెండో విషయం%ౌ%ఓటింగ్ శాతం తగ్గడాన్ని బట్టి ఈసారి ఎలాంటి అనుకూల పవనాలు వీయడం లేదని అర్థమవుతోంది.

ప్రజలను చైతన్యపరిచే అంశం కూడా ఏదీ లేదు. ఓ గాలి అంటూ లేనప్పుడు మోడీ గెలవడం ఎప్పుడూ కష్టమే. ఈ అంశాలన్నింటినీ పరిశీలిస్తే బిజెపి ఆశించిన స్థాయిలో దాని పనితీరు కన్పించడంలేదని తేలిపోయింది. ఇప్పుడు వారి వద్ద ఉన్నది ఒకటే అస్త్రం. మతపరమైన సమీకరణ, హిందువులు-ముస్లింల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడం.

#### ప్రజా సమస్యలను విస్మరించి

అయితే వారు ఆశించిన విధంగా మతం కార్డు పనిచేస్తుందని మేము అనుకోవడం లేదు. ఇప్పటికే ఈ వ్యూహాన్ని అతిగా, గరిష్టంగా వాడేశారు. వారు అల్లర్లను, అలాంటి ఘటనలను ప్రేరేపిస్తే అది వేరే కథ. అయితే ప్రస్తుతం మత సమీకరణ అనేది పనిచేయదు. మీరు హిందువు అయినా, ముస్లిం అయినా%ౌ%రోజువారీ జీవన గమనం గురించే ఆలోచిస్తారు. ప్రజా సమస్యలపై మోడీ మౌనం వహిస్తున్నారు. ప్రజల మనుగడకు అవసరమైన ఉపాధి, ఆహారం, అత్యవసర ప్రయోజనాల గురించి ఆయన పట్టించుకోరు. వాటికి బదులుగా మాంసం, పుక్కిటి పురాణాల గురించి మాట్లాడుతుంటారు. ముస్లిం జనాభా పెరిగితే హిందువుల ప్రయోజనాలు దెబ్బతింటాయని చెబుతారు.

ముస్లిం జనాభా పెరుగుదలపై ఆయన చెబుతున్న మాటలు అర్థం లేనివి. ఇక్కడ మరో అంశం 'కోటా' కూడా ఉంది. ఎస్సీ, ఎస్టీల ప్రయోజనాలను ముస్లింలకు ఇస్తారన్నది మోడీ వాదన. ఇది అసంబద్ధమైనది. ఎందుకంటే మీరు రాజ్యాంగాన్ని మార్చలేరు. హిందువుల సంపదను దోచుకుంటారని, మంగళసూత్రాలను గుంజుకుంటారని అంటారు. మోడీ చేస్తున్న ఇలాంటి ప్రసంగాలు దారుణంగా, ఆగ్రహం కలిగించేలా ఉన్నాయి. ఆయనలోని నిరాశానిస్పృహలను అవి ప్రతిబింబిస్తున్నాయి.

#### రాష్ట్ర స్థాయిలోనే సీట్ల సర్దుబాటు

ఇండియా వేదిక పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు రాష్ట్ర స్థాయిలోనే సాధ్యపడుతుందని మేము చెబుతూనే ఉన్నాం. జాతీయ స్థాయిలో దీనిపై కసరత్తు ఏమీ జరగలేదు. మా భాగస్వామ్య పక్షాలకు నచ్చచెప్పేందుకు కొంత సమయం పట్టింది. ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో అంతా పురోగతిలోనే ఉంది. సంతృప్తికరంగా సాగుతోంది. మహారాష్ట్ర, బీహార్, తమిళనాడులో కూటములు ఏర్పడ్డాయి. ఇతర రాష్ట్రాలలో ప్రధాన పార్టీలు అవగాహనకు వచ్చాయి. ఉత్తరప్రదేశ్లో సమాజ్వాదీ పార్టీ, కాంగ్రెస్ అవగాహన కుదుర్చుకున్నాయి కదా. రాజస్థాన్లో మేము ఒకే ఒక స్థానంలో పోటీ చేస్తున్నాము. అది సానుకూల సంకేతం. లేకుంటే మేము నాలుగైదు స్థానాలలో పోటీ చేసే వారం. రాష్ట్ర స్థాయిలో ఆశించిన విధంగానే ఇండియా బ్లాక్ పార్టీలు ముందుకు సాగుతున్నాయి.

#### బిజెపి ఓటమి కోసమే

కొన్ని రాష్ట్రాలలో అవగాహన సాధ్యం కాదని మాకు ముందు నుండే తెలుసు. ఉదాహరణకు కేరళ. బిజెపిని మట్టికరిపించడానికి అక్కడ ఎల్డీఎఫ్, యుడిఎఫ్ కృషి చేస్తున్నాయి. పశ్చిమ బెంగాల్లో కూడా అంతే. బిజెపిని ఓడించడమే లక్ష్యం. బెంగాల్లో ముక్కోణపు పోటీ జరిగితేనే బిజెపిని ఓడించగలం లేదా దానిని పరిమితం చేయగలం.

ముక్కోణపు పోటీ జరగకుండా తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్, వామపక్షాల మధ్య సీట్ల సర్దుబాటు కుదిరితే ప్రభుత్వ వ్యతిరేకతను పూర్తిగా బిజెపి తన ఖాతాలో వేసుకుంటుంది. ఫలితంగా ఆ పార్టీ ఎక్కువ ప్రయోజనం పొందుతుంది. పంజాబ్లో కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది. ఆప్, కాంగ్రెస్ మధ్య అవగాహన కుదిరితే అకాలీదళ్ లబ్ధి పొందుతుంది. అంతిమంగా అది బిజెపికి లాభిస్తుంది. ఇదంతా ఎందుకు జరుగుతోందంటే బిజెపిని ఓడించేందుకు లేదా దాని స్థానాలను తగ్గించేందుకే.

#### మెరుగైన ఫలితాలు సాధిస్తాం

గత 20 సంవత్సరాలుగా ఎన్నికల్లో సిపిఎం బలం తగ్గుతున్న మాట వాస్తవమే. గత ఎన్నికల్లో అది కనిష్ట స్థాయికి చేరింది. ఈ ఎన్నికల్లో పూర్వ వైభవం తిరిగి సంతరించుకుంటామని మేము భావిస్తున్నాం.. మెరుగైన ఫలితాలు వస్తాయనే ఆశిస్తున్నాము..

# సభాపతి తమ్మినేనికి అసమ్మతి సెగ

### ప్రచారానికి దూరంగా ముఖ్య నాయకులు

### ఇండిపెండెంట్గా వైసిపి రెబల్

**ఏప్రిల్ 26, విశ్వం వాయిస్ న్యూస్,,**



ఆమదాలవలస నియోజకవర్గంలో శాసనసభ స్పీకరు తమ్మినేని సీతారాం గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. నియోజకవర్గ పరిధిలోని ఆమదాలవలస, బూర్జ, సరుబుజ్జిలి, పొందూరు మండలాల ముఖ్య నాయకులు ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. తమ్మినేని తీరుపై నాలుగేళ్లుగా తీవ్ర అసంతృప్తితో వారంతా రగిలిపోతున్నారు. పార్టీలో నెలకొన్న అసంతృప్తి సద్దుమణగలేదు. ఆమదాలవలసలో శాసనసభాపతి తమ్మినేని సీతారాం, ఆయన కుటుంబ సభ్యుల వైఖరిపై కొంతకాలంగా నియోజకవర్గ నాయకులు తీవ్ర అసమ్మతితో రగిలిపోతున్నారు. తమ్మినేని అవినీతిపై అధిష్టానానికి ఆధారాలతో సైతం కొంతమంది నాయకులు ఫిర్యాదు చేశారు. ఆమదాలవలసలో ఈసారి అభ్యర్థిని మారుస్తారన్న ప్రచారం బలంగా వినిపించింది. ఎన్నికల షెడ్యూల్కు ముందు 70 స్థానాల్లో పార్టీ అధిష్టానం తీసుకున్న అభ్యర్థుల మార్పు నిర్ణయం బెడిసికొట్టడంతో ఆ తర్వాత అభ్యర్థుల మార్పు జోలికి వెళ్లలేదు. ఆమదాలవలసలో సిట్టింగ్ ఎమ్మెల్యే తమ్మినేని సీతారాంకే పార్టీ టికెట్ ఖరారు చేసింది. సీతారాం అభ్యర్థిత్వాన్ని తొలి నుంచీ వ్యతిరేకిస్తున్న వారంతా పార్టీ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. వీరిలో ప్రధానంగా వైసిపి మాజీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సువ్వారి గాంధీ, ఉత్తరాంధ్ర ప్రచార విభాగం బాధ్యులు చింతాడ రవికుమార్, మండల ముఖ్య నాయకుడు కోట గోవిందరావు తదితరులున్నారు. తమ్మినేని ప్రధాన అనుచరులుగా ఉన్న ఆమదాలవలస జెడ్పిటిసి బెండి గోవిందరావు ఆర్థిక వ్యవహారాలను దెబ్బతీసేందుకు తమ్మినేని కుటుంబం ప్రయత్నించిందన్న విమర్శలు ఉన్నాయి. దీంతో ఆయన ఏడాదిన్నర పాటు తమ్మినేని కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. ఎన్నికల నేపథ్యంలో తమ్మినేని ఆయన్ను బుజ్జగించినా, అన్యమనస్కంగానే పనిచేస్తున్నారు. ఇటీవల తన సొంత గ్రామం వంజంగి నుంచి సుమారు 50, 60 కుటుంబాలు టిడిపిలోకి వలస వెళ్లినా పట్టించుకోలేదు. టికెట్ కోసం మూడేళ్లుగా ప్రయత్నిస్తున్న చింతాడ రవికుమార్ను అధిష్టానం బుజ్జగించి ఇచ్ఛాపురం నియోజకవర్గ బాధ్యులుగా నియమించింది. ఎన్నికల్లో తమ్మినేని గెలుపునకు పనిచేయాలని తన అనుచరులకు రవికుమార్ చెప్పినా, వారు ససేమిరా అంటూ సువ్వారి గాంధీ వైపు చేరిపోయారు. గత ఎన్నికల్లో కీలకంగా పనిచేసిన కోట గోవిందరావు ఇంటికి తమ్మినేని వెళ్లి ప్రాధేయపడినా ఆయన కూడా ప్రచారానికి దూరంగా ఉన్నారు. తమ్మినేని గ్రామాల్లోకి ప్రచారానికి వెళ్లినా కొంతమంది నాయకులు ముఖం చాటేస్తున్నారు. మరికొంతమంది అయిష్టంగానే ప్రచారంలో పాల్గొంటున్నారు. తమ్మినేని కుటుంబంపై కేడర్ విసిగివేసారిపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందనే చర్చ నియోజకవర్గంలో సాగుతోంది.

#### ఇండిపెండెంటుగా వైసిపి రెబల్

పొందూరుకు చెందిన సువ్వారి గాంధీ గత నెల 16న టికెట్ల ప్రకటన తర్వాత రోజే ఇండిపెండెంటుగా ప్రచారంలోకి దిగారు. తమ్మినేని అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్న వారంతా సువ్వారి పక్షం చేరిపోతున్నారు. ఇప్పటికే పలువురు సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామస్థాయి నాయకులు ఒక్కొక్కరుగా సువ్వారి గూటికి చేరుతున్నారు. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత సువ్వారి బరిలో నిలిస్తే, మరికొంతమంది ముఖ్య నాయకులు ఆయనకు మద్దతు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు సువ్వారి గాంధీ కూడా నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం సాగిస్తున్నారు. సువ్వారి గాంధీ ఎంతమేర ఓట్లను రాబట్టగలిగితే, వైసిపికి అంతమేర నష్టం వాటిల్లుతుందనే అభిప్రాయం వినిపిస్తోంది. %ఖ

## రాష్ట్రంలో కూటమిదే అధికారం...



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

రాష్ట్రంలో జనసేన, బీజేపీ, టీడీపీ కూటమిదే అధికారం అని మండపేట నియోజకవర్గ కూటమి అభ్యర్థి వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండలం, కూర్మాపురం, కురకాళ్ళపల్లి, వెంటూరు గ్రామాలలో ప్రజాగళం ఎన్నికల ప్రచారంలో శుక్రవారం ఎమ్మెల్యే వేగుళ్ళ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం మళ్లీ గాడిలో పడాలంటే మళ్లీ చంద్రబాబు సీఎం కావాలన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రం మళ్ళీ ప్రగతి బాట పడుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తు, పిల్లల భవిష్యత్తు కోసం చంద్రబాబు సీఎం కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్యే వేగుళ్ళకి అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతూ హారతులు ఇస్తూ వీరతిలకం దిద్దారు.

ఈ సంధర్భంగా వేగుళ్ళ రాష్ట్రంలో వైసీపీ పాలనలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు తెలిపారు. ఐదేళ్లలో నష్టపోయిన విధానాన్ని కళ్లకు కట్టినట్లు వివరించారు. రానున్న ప్రజా కూటమి ప్రభుత్వం అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాల ద్వారా జరగనున్న లబ్ధిని ప్రజలకు తెలియజేశారు. ప్రజల నుంచి ఎమ్మెల్యే వేగుళ్ళ ప్రచారానికి అనూహ్యస్పందన లభించింది. ఈ కార్యక్రమంలో జనసేన-బీజేపీ-టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నెట్టింట దుమారం రేపుతోన్న పవన్ కల్యాణ్ అఫిడవిట్

### మారిన అకీరా, ఆద్యల ఇంటి పేర్లు




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ గురువారం 24.04.2024 న కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం ఎన్.డి.ఎ. ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి నామినేషన్ వేశారు. తన అఫిడవిట్ ను కూడా సమర్పించారు. కాగా ఈ అఫిడవిట్లో ఆయన పేర్కొన్న వివరాల్లో కొన్ని ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉన్నాయి.

ఇన్ని రోజులూ పవన్ కల్యాణ్, మాజీ భార్య రేణూదేశాయ్కు జన్మించిన అకీరా, ఆద్యలు కొణిదెల ఇంటి పేరుతోనే వారసులుగానే ఉన్నారని అంతా భావిస్తున్నారు. కానీ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి పవన్ కళ్యాణ్ అందించిన అఫిడవిట్లో అకీరానందన్ దేశాయ్, ఆద్య దేశాయ్గా ఉంది.

అంతే కాకుండా వీరి పేరు మీద పవన్ కల్యాణ్కు సంబంధించిన ఎటువంటి ఆస్తులు కూడా లేకపోవడం గమనార్హం. ప్రస్తుతం పవన్ కల్యాణ్ అఫిడవిట్ వివరాలు బయట పడటంతో ఈ వార్త రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయ అంశంగా మారింది. అఫిడవిట్లో ఇంకా.. పవన్ కల్యాణ్ ఐదేళ్ల సంపాదన, అప్పులు, పార్టీకి వివిధ వర్గాల నుంచి అందిన విరాళాలు పేర్కొన్నారు

## ఏలేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ప్రచారం,,



**ఏలేశ్వరం, ఏప్రిల్ 26, విశ్వంవాయిస్ న్యూస్,,**

ఏలేశ్వరం : ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీరుకొండ సత్యనారాయణ మండలంలోని వివిధ గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షలు మేర రుణమాఫీ, వికలాంగులకు 6000, వృద్ధులు, వితంతువులకు 4000 పింఛన్ తో పాటు పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

ఆయన వెంట జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ మొయ్యేటి సూర్యప్రకాశరావు, కొప్పన కోటేశ్వరరావు, కరణం శ్రీనివాస్, తాతపూడి జార్జి రాజు, ఎం.నారాయణ తదితరులు ఉన్నారు.



# కింగ్ కుమార్తె ఎంట్రీ..


కింగ్ ఖాన్ షారూఖ్ నటవారసురాలు సుహానా ఖాన్ 'ది ఆర్చీస్'తో నటిగా పరిచయమైంది. జోయా అక్తర్ ఈ సిరీస్ కి దర్శకత్వం వహించారు. అయితే ది ఆర్చీస్ అనేది కేవలం వెబ్ సిరీస్ మాత్రమే. ఇప్పుడు స్ట్రెయిట్ గా ఒక సినిమాతో సుహానా తన లక్ చెక్ చేసుకోనుంది. ఇది భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ కానుంది. సుజోయ్ ఘోష్ దర్శకత్వంలో సుహానా ఖాన్ ప్రధాన పాత్రలో నటించనున్న 'కింగ్' చిత్రం సెప్టెంబర్‌లో ప్రారంభం కానుంది. తాజా సమాచారం మేరకు.. సుహానా ఖాన్ చిత్రంలో షారుఖ్ ఖాన్ అతిధి పాత్రలో కనిపించనున్నాడు. పొడవాటి నెరిసిన జుట్టుతో, తన పాత్రకు మరింత డెప్త్ తో డాన్ క్యారెక్టర్‌లో నటించనున్నాడని ప్రచారం జరుగుతోంది. ఆయన పాత్ర గ్రే షేడ్స్‌లో ఉంటుందని తెలుస్తోంది. యాక్షన్ థ్రిల్లర్ కథాంశంతో రూపొందించనున్న ఈ చిత్రంలో ఫాహిమ్ ఫాజిల్ కీలక పాత్ర పోషిస్తున్నారు. సిద్ధార్థ్ ఆనంద్, గౌరీ ఖాన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 2024లో చిత్రీకరణ ప్రారంభమవుతుందని తెలుస్తోంది. నిజానికి డాన్ 3లో షారూఖ్ నటిస్తారని ఎదురు చూసిన అభిమానులకు నిరాశ ఎదురైంది. దర్శక నిర్మాత ఫర్హాన్ అఖ్తర్ తన ఫ్రాంఛైజీ కొత్త సినిమాలో రణ్ వీర్ సింగ్ డాన్ పాత్రలో నటిస్తాడని ప్రకటించారు. డాన్ లో అమితాబ్ నటించగా, డాన్, డాన్ 2 చిత్రాల్లో షారూఖ్ ఖాన్ గ్యాంగ్ స్టర్ పాత్రను పోషించారు. ఇప్పుడు ఆ ఛాన్స్ రణ్ వీర్ సింగ్ కి వచ్చింది. ఇక డాన్ 3లో షారూఖ్ నటించకపోయినా కానీ డాన్ గా నటించే అవకాశం ఆయనను కూతురు సుహానా సినిమా రూపంలో వరించింది.

# బయోపిక్‌లో జ్యోతిక




బాలీవుడ్ నటుడు రాజ్‌కుమార్ రావు ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'శ్రీకాంత్'. ఇది తెలుగువాడి బయోపిక్. అంధుడైన శ్రీకాంత్ బల్ల వ్యాపారవేత్తగా ఎలా ఎదిగాడన్నది సినిమాలో చూపించనున్నారు. ఈ మూవీలో శ్రీకాంత్ టీచర్ పాత్రలో నటించేందుకు జ్యోతిక మొదట్లో అస్సలు ఒప్పుకోలేదు. సూర్య నచ్చజెబితే అప్పుడు ఒప్పుకున్నారు. ఈ విషయాన్ని డైరెక్టర్ తుషార్ హీరానందని వెల్లడించాడు.

# త్వరలో మేఘా ఆకాష్ వివాహం



తమిళ బ్యూటీ మేఘా ఆకాశ్ త్వరలో పెళ్లి పీటలెక్కబోతున్నారు. 'లై' అనే తెలుగు సినిమాతో వెండితెరకు పరిచయమైన ఆమె%ొ% ఆ తర్వాత కోలీవుడ్, టాలీవుడ్ రెండింటిని బ్యాలెన్స్ చేస్తూ వస్తున్నారు. గతేడాది ఓ మూడు చిత్రాలతో నటించారు. తమిళనాడుకు చెందిన ఓ రాజకీయ నాయకుడు కొడుకుని ఆమె వివాహం చేసుకోనున్నట్టు ఈ ఏడాది ప్రారంభంలో వార్తలచ్చాయి. తాజాగా ఆమె కొత్త పెళ్లి కూతురు లుక్‌లో దర్శనమిచ్చింది. వెడ్డింగ్ వైబ్స్ అనే హ్యాష్ ట్యాగ్‌తో కొన్ని ఫొటోలు పోస్ట్ చేసింది.



# ఐటెం సాంగ్‌లో శ్రీలీల?

తమిళ హీరో విజయ్ నటిస్తున్న చిత్రం 'గోట్'. వెంకట్‌ప్రభు దర్శకత్వం వహిస్తున్నారు. ఏజీఎస్ ఎంటర్‌టెయిన్‌మెంట్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. నటి మీనాక్షి చౌదరి, స్నేహ, లైలా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో ప్రశాంత్, ప్రభుదేవా, వైభవ్, ప్రేమ్‌జీ, మైక్ మోహన్ తదితరులు ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్న ఈ చిత్రం షఉటింగ్ చివరి దశకు చేరుకుంది. గోట్ చిత్రాన్ని సెప్టెంబర్ 5వ తేదీన వినాయక చవితి సందర్భంగా విడుదల చేయనున్నట్లు యూనిట్ వర్గాల సమాచారం. ఇందులో స్పెషల్ అప్పీరియన్స్‌ను ఇవ్వడానికి నటి శ్రీలీలతో చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. ప్రత్యేకంగా ఒక పాట కూడా ఉంటుందని తెలుస్తోంది.

---

## క్రీడా వాయిస్


# బ్లాక్‌లో ఐపీఎల్ టికెట్ల అమ్మకం.. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అరెస్ట్

**బెంగళూరు, హైదరాబాద్ యువకుల మధ్య వాట్సాప్‌లో కుదిరిన స్నేహం**

**ఐపీఎల్ మ్యాచ్‌లకున్న డిమాండ్‌ను సొమ్ము చేసుకునే యత్నం**

**ఇతరుల ఐడీలతో టికెట్ల కొనుగోలు.. ఆపై బ్లాక్‌లో విక్రయం**

**వంద టికెట్లు, సెల్‌ఫోన్లు స్వాధీనం**



ఐపీఎల్ టికెట్లను బ్లాక్‌లో విక్రయిస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ సహా మరొకరిని హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 100 టికెట్లు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. బెంగళూరుకు చెందిన చిత్తూరు రమణ, హైదరాబాద్‌కు చెందిన శామ్యూల్ సుశీల్‌కు వాట్సాప్ ద్వారా స్నేహం కుదిరింది. ఐపీఎల్ మ్యాచ్‌లకు ఉన్న డిమాండ్‌ను సొమ్ము చేసుకోవాలని భావించిన వీరిద్దరూ ఆన్‌లైన్ ద్వారా ఇతరుల ఐడీలతో టికెట్లు కొనుగోలు చేస్తున్నారు. ఆ తర్వాత వాటిని బ్లాక్‌లో అధిక ధరలకు విక్రయిస్తూ జేబులు నింపుకొంటున్నారు. వీరి బ్లాక్ మార్కెట్ దందాపై సమాచారం అందుకున్న హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఈ ఉదయం వీరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# నేత్రకు పారిస్ ఒలింపిక్ బెర్త్



పారిస్: ఒలింపిక్ క్వాలిఫికేషన్ రెగట్టా పోటీల్లో భారత మహిళా సెయిలర్ నేత్ర కుమ్మనన్ పారిస్ ఒలింపిక్ బెర్త్ దక్కించుకుంది. శుక్రవారం జరిగిన ఎమర్జింగ్ నేషనల్స్ ప్రోగ్రామ్(ఇఎన్‌పి) పోటీల్లో నేత్ర 67నెట్ పాయింట్లతో ఐదో స్థానంలో నిలిచింది. వ్యక్తిగత కోటాలోనూ అత్యుత్మ ప్రదర్శన కనబరిచింది. టోక్యో ఒలింపిక్స్‌లోనూ నేత్ర మహిళల డింగీ(ఐఎల్‌సిఏ-6)లో ప్రాతినిధ్యం వహించింది. దీంతో భారత్‌నుంచి సెయిలింగ్‌కు అర్హత సాధించిన రెండో అథ్లెట్‌గా ఈమె నిలిచింది. ఈ పోటీల్లో ఆరుసార్లు ఒలింపిక్ ఛాంపియన్ టటినా డ్రోజ్గోవ్(59నెట్ పాయింట్లు) వ్యక్తిగత కోటాలో పోటీపడి నాల్గోస్థానంలో నిలిచింది. పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించేందుకు ఇవే చివరి రెగట్టా పోటీలు

# ఐపిఎల్‌లో రికార్డు ఛేదన

**262పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించిన పంజాబ్**

**కోల్‌కతాపై 8వికెట్ల తేడాతో గెలుపు**

**బెయిర్‌స్టో సెంచరీ, ప్రభుసిమ్రన్, శశాంక్ అర్ధసెంచరీలు**

**నరైన్, సాల్ట్ విధ్వంసం వృధా**



కోల్‌కతా: ఐపిఎల్‌లో పంజాబ్ జట్టు రికార్డు లక్ష్యాన్ని ఛేదించింది. కోల్‌కతా జట్టు నిర్దేశించిన 262పరుగుల భారీ లక్ష్యాన్ని పంజాబ్ కింగ్స్ జట్టు మరో 8బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా జట్టు 261పరుగులు చేసింది. సాల్ట్(75), నరైన్(71) తొలి వికెట్‌కు 10 ఓవర్లలో 138పరుగులు జతచేసి గట్టి పునాది వేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ జట్టును ప్రభ్ సిమ్రన్(54), బెయిర్‌స్టో(108నాటౌట్) తొలి వికెట్‌కు 93పరుగులు జతచేశారు. ఆ పరుగులను కేవలం పవర్‌ప్లే(6 ఓవర్లు)లోనే పంజాబ్ జట్టు బ్యాటర్లు సాధించారు. ఆ తర్వాత రూసో(26) విఫలమైనా.. శశాంక్(68నాటౌట్) మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించాడు. అంతకుముందు టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్ దిగిన కోల్‌కతాను ఓపెనర్లు ఫిలిప్ సాల్ట్(75), సునీల్ నరైన్(71) అర్ధ శతకాలతో చెలరేగి గట్టి పునాది వేశారు. ఈ ఇద్దరూ తమ విశ్వరూపం చూపిస్తూ.. పంజాబ్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. సాల్ట్, నరైన్‌లు ఎడాపెడా బౌండరీలు బాదడంతో 8 ఓవర్లకే స్కోర్ 100 దాటింది. సెంచరీ దిశగా దూసుకెళ్తున్న నరైన్‌ను.. రాహుల్ చాహర్ వెనక్కి పంపడంతో 138 పరుగుల వద్ద తొలి వికెట్ పడింది. ఆ క్షణం పంజాబ్ జట్టు కాసింత ఊపిరి పీల్చుకుంది. అకాసేపటికే సాల్ట్ వెనుదిరిగినా.. వెంకటేశ్ అయ్యర్(39 నాటౌట్), ఆంద్రూ రస్సెల్(24) మెరుపులతో 16 ఓవర్లకే స్కోర్ 200 మార్క్ దాటింది. అప్పటికే అదిరిపోయిన పంజాబ్ బౌలర్లపై శ్రేయస్ అయ్యర్(28) సునామీలా విరుచుకుపడ్డాడు. సామ్ కరన్ వేసిన 18వ ఓవర్లో వరుసగా 6, 4, 6, 6 బాది కోల్‌కతాకు భారీ స్కోర్ అందించాడు. ఆ తర్వాత రింకూ సింగ్(5), రమన్‌దీప్ సింగ్()లు ధనాధన్ ఆడడంతో కేకేఆర్ రన్స్ కొట్టింది. చివర్లో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(28) వీరవిహారం చేశాడు. వెంకటేశ్ అయ్యర్(39 నాటౌట్)తో కలిసి ఈడెన్స్‌లో బౌండరీల మోత మోగించాడు. వీళ్లిద్దరూ నాలుగో వికెట్‌కు 43 రన్స్ జోడించారు. దాంతో, పంజాబ్‌కు కోల్‌కతా దాదాపు అసాధ్యమైన లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ బెయిర్‌స్టోకు లభించింది.

**స్కోర్‌బోర్డు..**

%కోల్‌కతా నైట్‌రైడర్స్: సాల్ట్ (బి)సామ్ కర్రన్ 75, నరైన్ (సి)బెయిర్‌స్టో (బి)రాహుల్ చాహర్ 71, వెంకటేశ్ అయ్యర్ (రనౌట్) జితేశ్ శర్మ 39, రస్సెల్ (సి)హర్షల్ పటేల్ (బి)ఆర్ష్‌దీప్ సింగ్ 24, శ్రేయస్ అయ్యర్ (సి)రబడా (బి)ఆర్ష్‌దీప్ 28, రింకు సింగ్ (సి)అషుతోష్ శర్మ (బి)హర్షల్ పటేల్ 5, రమన్‌దీప్ సింగ్ (నాటౌట్) 6, అదనం 13. (20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 261పరుగులు.

వికెట్ల పతనం: 1/138, 2/163, 3/203, 4/246, 5/253, 6/261

బౌలింగ్: సామ్ కర్రన్ 4-0-60-1, ఆర్ష్‌దీప్ సింగ్ 4-0-45-2, హర్షల్ పటేల్ 3-0-48-1, రబడా 3-0-52-0, రాహుల్ చాహర్ 4-0-33-1, హర్‌ప్రీత్ బ్రార్ 20-21-0

పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్: ప్రభుసిమ్రన్ (రనౌట్) నరైన్ 54, బెయిర్‌స్టో (నాటౌట్) 108, రూసో (సి)శ్రేయస్ (బి)నరైన్ 26, శశాంక్ (నాటౌట్) 68, అదనం 6. (20 ఓవర్లలో 2వికెట్ల నష్టానికి) 262పరుగులు.

**వికెట్ల పతనం: 1/93, 2/178**

బౌలింగ్: ఛమీర 3-0-48-0, హర్షీత్ రాణా 4-0-61-0, అనుకుల్ రాయ్ 2-0-36-0, నరైన్ 4-0-24-1, చక్రవర్తి 3-0-46-0, రస్సెల్ 2-0-36-0, రమణ్ దీప్ సింగ్ 0.4-0-9-0


# టీ20 వరల్డ్‌కప్ బ్రాండ్ అంబాసిడర్‌గా యువరాజ్ సింగ్

**2024 టీ20 వరల్డ్‌కప్ బ్రాండ్ అంబాసిడర్‌గా యువీని నియామిస్తూ ఐసీసీ ప్రకటన**

**ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే వరల్డ్‌కప్ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొననున్న యువరాజ్**

**జూన్ 2 నుంచి 29వ తేదీ వరకు ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ టోర్నీ**

**జూన్ 5వ తారీఖున ఐర్లాండ్‌తో భారత్ తొలి మ్యాచ**



2024 టీ20 వరల్డ్‌కప్ బ్రాండ్ అంబాసిడర్‌గా భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ ఎంపికయ్యాడు. ఈ మేరకు ఐసీసీ ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే వరల్డ్‌కప్ ప్రచార కార్యక్రమాల్లో యువరాజ్ పాల్గొననున్నాడు. 2007లో జరిగిన మొదటి టీ20 ప్రపంచకప్‌లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించిన యువీ.. టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ టోర్నీలోనే ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో స్టువార్ట్ బ్రాడ్ బౌలింగ్‌లో యువరాజ్ ఆరు బంతులకు ఆరు సిక్సర్లు బాదాడు. కాగా, ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ టోర్నీ ముగిసిన రోజుల వ్యవధిలోనే టీ20 ప్రపంచకప్ ప్రారంభం కానుంది. జూన్ 2వ తేదీ నుంచి ఈ ఐసీసీ టోర్నీకి తెరలేవనుంది. జూన్ 29న జరిగే ఫైనల్ మ్యాచ్‌తో టోర్నీ ముగుస్తుంది. అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీలో మొత్తం 20 జట్లు, ఐదు గ్రూపులుగా విడిపోయి తలపడనున్నాయి. గ్రూప్-ఏలో టీమిండియాతో పాటు కెనడా, పాకిస్థాన్, యూఎస్‌ఏ, ఐర్లాండ్ ఉన్నాయి. జూన్ 5వ తారీఖున ఐర్లాండ్‌తో భారత్ తొలి మ్యాచ్ ఆడనుంది. ఇక టోర్నీలోనే హైఓల్టేజీ మ్యాచ్ అయిన భారత్, పాకిస్థాన్ పోరుకు న్యూయార్క్ వేదిక కానుంది. జూన్ 9వ తేదీన ఈ మ్యాచ్ జరగనుంది.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com